RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 125 పేజీలు: 08 ఆదివారం19అక్టోబర్2025




హైద్రాబాద్, లాల్ బహుదూర్ స్టేడియంలో జరుగనైయున్న మూడురోజుల క్రిష్టియన్ లీడర్స్ కాన్ఫరెన్స్ కొరకు ఇంటర్నెషనల్ స్పీకర్ అబిషిక్తులు, పరిశుద్ధాత్మ పూర్ణులు దైవజనులైన పాస్టర్ క్రిస్ (D.Sc., D.D.) గారు రానైయున్నారు. వీరితో కలిసి దేవుని ఆరాధించుటకు ప్రభువు తగిన సమయము ఏర్పాటు చేయడం జరిగింది.

2025 నవంబర్ 25,26,27 మంగళ, బుధ, గురువారాలలో సమయం మ॥ 2 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు ప్రతిరోజు జరుగును. కావున ఇట్టి అద్భుతమైన అవకాశమును క్రైస్తవ బిషప్స్, అపోస్తలులు, ప్రవక్తలు, బోధకులు రెవరెండ్స్, పాస్టర్స్, ఎవాంజలిస్ట్లు మరియు క్రైస్తవ నాయకులు, ఆసక్తి కలిగిన పెద్దలందరు రిజిస్ట్రేషన్ చేయించుకొని ఈ మూడు రోజుల కాన్ఫరెన్స్ మీ ఆధ్యాత్మిక జీవితంలో బలముగా ముందుకు సాగడానికి తోడ్పడుతుంది.

కావున రిజిస్ట్రేషన్ చేయించుకోవలనుకునే వారు Register @ india.christianleadersconference.online ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని QR కోడ్స్ డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఇట్టి సదావకాశాన్ని అందరు సద్వినియోగ పర్చుకోగలరు. ఈ మీటింగ్ నిమిత్తము మీ అనుదిన ప్రార్థనలో, సంఘ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.



Rev. Dr. M.V.Thomas
ISM SENIOR MINISTER
INDIA



Pastor Karuna Babu
ISM SENIOR MINISTER
INDIA



Pastor Jimmy Thankachan
ISM SENIOR MINISTER, Odisha



Bishop G. Sundara Raju
ISM Cell Leader, Tamilnadu



Dr. Devadas J
ISM State Representative, T.S
Wgl & Hnk. Districts Co-ordinator
Cell : 8897061806



Apostle S. Prudvi Raj
Warangal & Hanamkonda
Working team member



Rev. T. Anusha
Working team member
Women's wing (Wgl. & Hnk.)

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం19అక్టోబర్2025

# బీఆర్ఎస్ కుట్రలను ఛేధించాం

ప్రజా గొంతుక డెస్క్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఈ రోజు సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అన్నారు. నా అనుభవంలో ఒకే సారి ఇంత భారీ సంఖ్యలో నియామక పత్రాలు ఇచ్చిన ఘటన గతంలో చూడలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు ఆశించారని, ఇందుకోసమే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది.తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాకపోవడంతో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. గత ప్రభుత్వం యువత ఆశల గురించి ఆలోచించకుండా కేవలం వారి కుటుంబం బాగుపడితే చాలు అనుకున్నదని విమర్శించారు. పదేళ్ల పాటు ఒకే కుటుబంలోని వారికే ఉద్యోగాలు వచ్చాయి ఒక్క కుటుంబమే బాగుపడిందన్నారు. దాంతో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మాకు భవిష్యత్ లేదని నిరుద్యోగులంతా భావించారు కాబట్టే ఈ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.






# 5 వేల మందికి హార్ట్ ఆపరేషన్లు.

ప్రజా గొంతుక డెస్క్ మహేశ్ బాబు ఫౌండేషన్ ద్వారా వేల మంది చిన్నారులకు హార్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నాడు సూపర్ స్టార్. తాజాగా 5వేల మందికి హార్ట్ ఆపరేషన్లు పూర్తి అయ్యాయి. ఈ విషయాన్ని ఫ్యాన్స్ సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తున్నారు. మహేశ్ బాబు వేల మంది చిన్నారుల ప్రాణాలను కాపాడుతున్నాడంటూ ప్రశంసిస్తున్నారు.చాలా హాస్పిటల్స్ తో మహేశ్ బాబు ఫౌండేషన్ లింకప్ అయింది. చిన్నారులకు గుండె ఆపరేషన్లు చేయిస్తూ సదరు హాస్పిటల్స్ కు మహేశ్ బాబు ఫౌండేషన్ బిల్లులు కడుతోంది.



# డ్వాక్రా మహిళకు రూ.1.25 కోట్ల రుణం..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన “వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్” కార్యక్రమం ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. “ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్” అనే పథకం ద్వారా డ్వాక్రా మహిళకు అక్షరాలా ఒక కోటి పాతిక లక్షల రూపాయల రుణం మంజూరు అయ్యేలా చేసింది.దేశంలోని అసంఘటిత రంగంలో ఉన్న చిన్న ఆహారశుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# పేరుకు కమీషన్లు నిజాయితీ లేదు...

## అబద్ధం అయితే రాజకీయాల నుండి తప్పుకుంటా.

ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ చెప్పారు. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారు.’21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చారు. తెలంగాణలో కూడా కేసీఆర్ ఒక సారి సర్వేచేశారు. బీసీ కమీషన్ వేశారు. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమీషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదు’అని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు గుప్పించారు.’ కాంగ్రెస్ ప్రభుత్వంలో లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక. 52 శాంతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారు. నేను చెప్పేది అబద్ధం అయితే రాజకీయాల నుండి తప్పుకుంటా. నేను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధం’ అని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.






# నకిలీ ఓఆర్ఎస్‌ల పై 8 ఏళ్ల పోరాటం..

## నకిలీ ఓఆర్ఎస్‌లపై నిషేధం

ప్రజా గొంతుక డెస్క్ ఓఆర్ఎస్‌ల విషయంలో భారత ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థకీలక నిర్ణయం తీసుకుంది.డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలకు అనుగుణంగా లేని ఎనర్జీ డ్రింక్స్, ఇతర పానీయాలపై (ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్) లేబుల్ ఉపయోగించడాన్ని నిషేధించింది.నకిలీ ఓఆర్ఎస్‌లపై ఎంతో కాలంగా డా. శివరంజని చేస్తున్న పోరాటం ఫలించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు విరుద్ధంగా కూల్ డ్రింక్స్ రూపంలో ఉన్న టెట్రా ప్యాక్‌లపై ఓఆర్ఎస్,ఓఆర్ఎస్ఎల్  అనే పదాలు ముద్రించకూడదని ఉత్తర్వులు జారీ చేసింది.



# బీజేపీ ఎంపీలు రాజీనామాచేయాలి

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది. రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల  పెంపు సాధ్యమవుతుంది” అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు పదే పదే మోసానికి పాల్పడుతున్నాయి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బీసీ బంద్ కు మద్దతు తెలపటం నవ్వులాటలా ఉంది. బీజేపీ, కాంగ్రెస్ ల తీరు హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు అనిపిస్తుంది. బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాని కాళ్లు పట్టుకొనైనా రిజర్వేషన్లు సాధించాలి. 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుంది. త్యాగాల ద్వారా తెలంగాణ ఏర్పడింది. అదే విధంగా బీజేపీ ఎంపీల పదవుల త్యాగాలతోనే బీసీ రిజర్వేషన్లకు తొలి అడుగు పడుతుంది.



# జీతాలు కట్ చేస్తాం..

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ ఈ ప్రకటన చేశారు. తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా తన దృష్టికి వస్తే, సంబంధిత ఉద్యోగి జీతం నుంచి 10 నుంచి 15 శాతం వరకు కోత విధిస్తామ్నారు.ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఎలాగైతే అందుతుందో అలాగే కోత విధించిన డబ్బును వారి తల్లిదండ్రులకు కూడా అదే రోజున అందేలాగా చేస్తామన్నారు. దీని కోసం త్వరలోనే ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని సీఎం రేవంత్రెడ్డి చెప్పుకొచ్చారు. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దన్నారు సీఎం రేవంత్ . నిస్సహాయులకు సహాయం చేయడం మన బాధ్యత అని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం..



రాష్ట్రంలో మొదటిసారిగా 428 యూనిట్ల రక్తాన్ని సేకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్..ప్రజాగొంతుక న్యూస్ కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగిందని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం యొక్క ఉద్దేశం తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడాలని మరియు పోలీసు అమరవీరుల త్యాగాలను తెలియజేయాలని ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని,రక్తదానం చేసిన వారందరికీ హెల్మెట్లను అందజేశామని రక్తదానం పైన అవగాహననే కాకుండా,ట్రాఫిక్ నిబంధనలను పైన అవగాహన కల్పించడం జరిగింది.దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో 428 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో రక్తాన్ని ఏ పోలీస్ స్టేషన్లో సేకరించడం జరగలేదని ఇదే ప్రథమమని,దీనికి ఎంతగానో సహకరించిన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గడ్డం మల్లేష్ కు,పోలీసు సిబ్బందికి,హెల్మెట్ల ను,అన్నదానానికి సహకరించిన దాతలకు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ, ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు శైలేందర్ లు పాల్గొనడం జరిగింది.

## అదృష్టాన్ని తెచ్చి పెట్టేపువ్వు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఈ పుష్పాన్ని బ్రహ్మ కమలం అంటారు. ముత్యాలమ్మ గుడి వీధిలో భద్రాచలం డిపో కండక్టర్ సాయిల వెంకటేశ్వర్లు. సాయిల వెంకటరమణ దంపతుల ఇంట్లో ఈ పువ్వు వికసించింది.హిందూ మతంలో అనేక చెట్లు, మొక్కలను పవిత్రంగా భావిస్తారు.పూజిస్తారు,ఇవి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాకుండా ఇంటికి సానుకూల శక్తి,శాంతి, శ్రేయస్సును కూడా తెస్తాయి.అలాంటి అరుదైన మొక్కల్లో ఒకటి బ్రహ్మ కమలం. ఇది ఉత్తరాఖండ్ రాష్ట్ర పుష్పంగా ప్రకటించబడింది. ఈ పుష్పాన్ని చూడటం అదృష్టంగా భావిస్తారు, ఇది ఇంటికి సంపద, ఆనందం మరియు శ్రేయస్సు యొక్క నివాసాన్ని ఇస్తుందని చెబుతారు. ఈ కథనంలో బ్రహ్మ కమలం యొక్క ఆధ్యాత్మిక, వైద్య, వాస్తు ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాంబౌద్ధ ఓబులత అనే శాస్త్రీయ నామం కలిగిన బ్రహ్మకమలం హిమాలయాల్లోని ఎత్తైన కొండలు, లోయల్లో 3,000 నుంచి 4,600 మీటర్ల ఎత్తులో పెరుగుతుంది. ఈ పుష్పం ఉత్తరాఖండ్ లోని కేదార్ నాథ్, బద్రీనాథ్, హేమకుండ్ సాహిబ్, వ్యాలీ ఆఫ్ ఫ్లవర్స్, తుంగనాథ్ వంటి ప్రదేశాలలో కనిపిస్తుంది. దీనికి హిందూ మత సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడి నుండి ఈ పేరు వచ్చింది మరియు ఈ పువ్వు బ్రహ్మదేవుడి సృష్టికి చిహ్నమని నమ్ముతారు.బ్రహ్మకమలం యొక్క అతిపెద్ద లక్షణం ఏమిటంటే ఇది సంవత్సరంలో ఒక రాత్రి మాత్రమే వికసిస్తుంది, అది కూడా వర్షాకాలంలో (జూలై-ఆగస్టు). ఈ పువ్వులు రాత్రి పూట వికసిస్తాయి.. ఉదయం సూర్యోదయానికి ముందే ఎండిపోతాయి. ఈ పువ్వు 10 నుండి 100 సంవత్సరాల మధ్య ఒకసారి మాత్రమే వికసిస్తుందనీ, ఇది దాని అరుదైన ప్రత్యేకతను మరింత ప్రత్యేకం చేస్తుందని చెబుతారు. దీని ఆకర్షణీయమైన రూపం, సువాసన కారణంగా హిమాలయాల రాణి లేదా నైట్ క్వీన్ అని దీనిని పిలుస్తారు.హిందూమతంలో బ్రహ్మకమలాన్ని చాలా పవిత్రంగా భావిస్తారు. పురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు విష్ణువు యొక్క నాభి నుండి వచ్చే కమలం నుండి జన్మించాడని చెబుతుంటారు.ఈ పువ్వు దానికి చిహ్నం. మరొక పురాణం ప్రకారం శివుడు వినాయకుడి తలను ఖండించి, ఏనుగు శిరస్సును పెట్టినప్పుడు.. సృష్టి కర్త అయిన బ్రహ్మ.. బ్రహ్మ కమలం ద్వారా అమృతాన్ని తీసి వినాయకుడికి ప్రాణం పోసారని చెబుతారు.. అంతేకాక మహాభారతంలో కూడా బ్రహ్మకమలం ప్రస్తావన ఉంది... ఇక్కడ ద్రౌపది ఈ పుష్పాన్ని చూసిన తరువాత ఆనందం మరియు శాంతిని అనుభవించింది.ముఖ్యంగా కేదార్ నాథ్, బద్రీనాథ్, తుంగనాథ్ వంటి దేవాలయాల్లో శివుడు, విష్ణువులను బ్రహ్మ కమలాలతో పూజిస్తారు. ఉత్తరాఖండ్ లో జరిగే నంద అష్టమి పండుగ సందర్భంగా ఈ పువ్వును నందాదేవికి సమర్పిస్తారు. ఈ పుష్పాన్ని పూజించడం ద్వారా లేదా దర్శనం పొందడం ద్వారా కోరికలు నెరవేరుతాయని, ఇంట్లో శ్రేయస్సు, సానుకూల శక్తి నివసిస్తుందని నమ్ముతారు.బ్రహ్మకమల పుష్పం ఆధ్యాత్మికంగానే కాదు అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ పువ్వును శతాబ్దాలుగా ఆయుర్వేదం, టిబెటన్ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. దీని ఆకులు, పువ్వులు, వేర్లను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.వాస్తు శాస్త్రం ప్రకారం, బ్రహ్మ కమల్ను ఇంట్లో ఉంచడం వల్ల సానుకూల శక్తి వ్యాప్తి చెందుతుంది.. ఆర్థిక సంక్షోభం తొలగిపోతుంది. ఈ పువ్వును లక్ష్మీదేవికి చిహ్నంగా భావిస్తారు, మరియు దీని ఉనికి ఇంటికి సంపద మరియు శ్రేయస్సును తెస్తుంది. ఈ మొక్కను ఇంటి మధ్యలో (బ్రహ్మస్థానం) ఉంచడం వల్ల నెగిటివ్ ఎనర్జీ తొలగిపోయి సానుకూలత వస్తుంది. ఈ మొక్క స్వచ్ఛతకు చిహ్నం కాబట్టి చుట్టుపక్కల ప్రదేశాన్ని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలి.



## 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదు ఆవుల యాదయ్య

బీసీ రిజర్వేషన్లను జనాభాకు అనుకూలంగా పెంచి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)రంగారెడ్డి జిల్లా నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు ఆవుల యాదయ్య తో పాటు..సీపీఐ నేత, బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో పలువురు నేతలు బంద్ నిర్వహించారు. బంద్ నిర్వహణలో భాగంగా చేపట్టిన నిరసనలో సీపీఐ, కాంగ్రెస్, బీసీ హక్కుల సాధన సమితి, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవుల యాదయ్య మాట్లాడుతూ..బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడంలో హేతుబద్ధత లేదని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో.9ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల విషయంలో బీసీల కడుపు కొట్టేలా అగ్రకులాలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలకు రిజర్వేన్లలో న్యాయం జరగాల్సిందేనని స్పష్టం చేశారు. కుల గణన ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచిందని, దాన్ని అడ్డుకోవడం సమంజసం కాదని వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను న్యాయపరంగా సాధించే మార్గాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అన్వేషించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దేవేందర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా నేత దత్తు నాయక్, మండల సహాయ కార్యదర్శి బ్రహ్మచారి, బీసీ హక్కుల సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. రమేశ్, బీసీ సంఘం నేత టి. చంద్రయ్య, కాంగ్రెస్ నేతలు , కాకి ఈశ్వర్, పాండు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల్ అధ్యక్షులు గణేశ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో బిజెపి ఎంపీలు బిల్లు ప్రవేశపెట్టి 42%బీసీరిజర్వేషన్అమలుచేయాలి

మంచిర్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ సిపిఐ కుల సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వ్యాపారస్తులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో శనివారం తెలంగాణ రాష్ట్ర జేఏసీ బీసీ బందు సందర్భంగా సీపీఐ పార్టీ పార్టీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోర్టు స్టేను రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చి స్తానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి గవర్నర్ కు పంపిన గవర్నర్ ఆమోదం తెలుపకపోవడం బీజేపీ కుట్ర అని అన్నారు ఇప్పటికైన తెలంగాణ ప్రాంత బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి బీసీ బిల్లు పార్లమెంటు లో పెట్టి ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు బీసీ బంధు కు స్వచ్ఛంద గా మద్దతు తెలిపి బందులో పాల్గొన్న వర్తక సంఘం విద్యా సంస్థలు ఆటో యూనియన్ వివిధ కుల సంఘాల వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకయల లింగయ్య జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌలు కాదండీ సాంబయ్య పార్టీ నాయకులు మెతుకుల రాజు తోకల రాజన్న మారపెల్లి రవి పోటర్ల రాములు కుక్క దేవానంద్ కారుకూరి రాయలింగు బత్తుల మొగిలి బోయపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు





## విజయవంతమైన బీసీ రిజర్వేషన్ బంద్





ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇడుగు పుల్లారావు మధిర మండలం మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల రమణ గుప్తా ఆధ్వర్యంలో బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయనందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కొరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం బందుకు పిలుపునిచ్చిన దాంట్లో భాగంగా మధిర సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఆంధ్ర బ్యాంకు మరియు వివిధ వ్యాపార వాణిజ్య సముదాయాలను మధిర మండల ఏ.ఎం.సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్ పార్టీ నాయకులు దూదేకుల జానీ గద్దరాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంద్ చేపించడం జరిగింది ఈ కార్యక్రమంలో మధిర మండల టౌన్ బీసీ సెల్ నాయకులు చిలువేరు బుచ్చరామయ్య బిట్రఉద్దండయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామారావు ఆవుల కిరణ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు బుల్లెద్దు రాజేంద్ర పత్తేపురపు సంగయ్య మాగం ప్రసాద్ కోటా దేవిడ్ ఆలకృష్ణ గొర్రె ముచ్చు విజయరాజ్ ఐఎన్టియుసి జిల్లా నాయకులు వేల్పుల అనంత రాములు మైనార్టీ నాయకులు మహమ్మద్ రహీం షేక్ బాజీ నూరుద్దీన్ గౌసుద్దీన్ ఫయాజు కరిముల్లా జాకీర్ హుస్సేన్ జహంగీర్ దూదేకుల జానీ తదితరులు పాల్గొని బందును విజయవంతం చేశారు

## రాజకీయ కక్షల కారణంగా ఒక నిరపరాధి ప్రాణాలు కోల్పోయారు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం వేమనపల్లి మండలం,నీల్వాయి గ్రామంలో ఇటీవల జరిగిన ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకున్న దశదినకర్మ కార్యక్రమానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఎలాంటి ఇబ్బందులున్నా మాకు తెలియజేయాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపి ఈ సంఘటనకు కారణమైన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూరాజకీయ కక్షల కారణంగా ఒక నిరపరాధి ప్రాణం కోల్పోయాడు.అయినా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం.బాధిత కుటుంబానికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత.న్యాయం కోసం మేము ప్రజలతో కలిసి పోరాటం చేస్తాం.అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతాం!ఇప్పటికైనా పోలీసులు న్యాయపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజలు పడుతున్న అగచాట్లు అధికారుల దృష్టికి రావడం లేదా.రోడ్లు బాగుపడవా?



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఏజెన్సీ ప్రాంతములో బ్రతుకుతున్న గిరిజనులు,దళితులు,ఆయా సామాజిక వర్గం ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ప్రయాణముల అగచాట్లు అంతా ఇంత కాదు! చర్ల ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డాక్టర్ సిహెచ్ విజయమోహనరావు ఆదేశములతో కమిటీ సభ్యులు చర్ల లో సమావేశం నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య గురించి చర్చించినారు. రోడ్లు పెద్ద పెద్ద గుంతలు కలిగి తరచు ప్రమాదాలు జరుగుచున్నాయి.అని కమిటీ అభిప్రాపడింది.వైద్యం కోసం, ఉద్యోగం, ఇంటర్వ్యూ,పాఠశాలలకు,కళాశాలలకు సమయానికి వెళ్లలేక ఇబ్బంది పడుతున్న ప్రజల కష్టములు అంతా ఇంత కాదు అని కమిటీ భావించింది,దీనికి తోడు వరదలు, గోదావరి ముంపు వలన తీవ్రమైన కష్టములకు తోడు ప్రతి రోజు ఇసుక లారీలు సుమారు 400 నుండి 500 లోడ్ లారీ ల వలన రోడ్లు తీవ్రముగా దెబ్బతిని భరించరాని పరిస్థితులలో ప్రజలు పడుతున్న కష్టములు భగవంతునికి ముదుతున్నాయి.ప్రభుత్వం, రోడ్ల రవాణా మంత్రిత్వ శాఖలు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.అని కమిటీ తెలియజేసింది. గోదావరి ముంపునకు వర్షానికి తూరుబాక బ్రిడ్జి వద్ద మరమ్మత్తుల వలన సైడ్ నాటు రోడ్ కారణముగా వాహనములు కురుకు పోవుటవలన ములకపాడు నుండి ప్రయాణించి భద్రాచలం వెళ్లటానికి సుమారు 3-4 గంటలసమయం పడుతుంది.అనారోగ్యం,విద్యార్థులు, ఉద్యోగస్తులు వ్యాపారస్తులు అన్ని వర్గ ప్రజలు పడుతున్న కష్టములు ప్రభుత్వం గ్రహించి తగిన మరమ్మతులు చేయవలసినదిగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కోరుచున్నది.ఈ సమావేశానికి నేషనల్ ఎస్సి బీసీ. డాక్టర్ దిలీప్ కుమారుడు అధ్యక్షత వహించగా చీఫ్ అడ్వైసర్ %c% వైస్ ప్రెసిడెంట్ డాక్టర్.యేసుజీవం,డిస్ట్రిక్ట్ కోర్డినేటర్స్ పెద్దపుడి కనకరాజు, జి.చిరంజీవి,ప్రెసిడెంట్ కొట.బాబురావు, సెక్రెటరీ తన్నీరు.కృష్ణ, జాయింట్ సెక్రెటరీ తెల్లం. శ్రీనివాసు.ట్రేజరర్ మేకల.శ్రీనివాసు. తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం19అక్టోబర్2025

# బీసీలకు 42 % రిజర్వేషన్లకి సింగరేణి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సంపూర్ణ మద్దతు




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా శనివారం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపుకు సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ నేపథ్యంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ మైన్స్ డిపార్ట్మెంట్లలో మెమొరాండం అందజేసినారు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ముస్కె సమ్మయ్య పెట్టం లక్ష్మణులు మాట్లాడుతూ, ప్రప్రదమంగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లపై రాష్ట్ర బంద్ నిర్వహించడం బీసీ ఉద్యమకారుల బీసీ సమాజం యొక్క ఘనత అని చెప్పవచ్చు. పాలక ప్రభుత్వాలు రిజర్వేషన్లు ప్రకటించకపోవడంతో చట్టసభలలో బీసీలు లేకపోవడం వల్ల బీసీలకు కావలసిన ఉద్యోగాలు,సంక్షేమం అన్నియు కూడా బీసీ సమాజానికి దక్కడం లేదు. వెంటనే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ బిల్లును చేర్చి వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేయుచున్నాము. ఎలాంటి కమిటీలు లేకుండా మాకు కావాలని అగ్రవర్ణాలు రిజర్వేషన్ అడగకున్నను వారికి ఎకనామికల్ వీకర్ సెక్షన్ పేరుతో ( ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ 10 శాతం ఒక వారం లోపలే కల్పించి ముందుకు పోయిన కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ కు కుంటి సాకులు చెప్పడం శోచనీయం. బీసీలు తలుచుకుంటే పాలక ప్రభుత్వాలు ఏవియు కూడా మిగలకుండా కాలగర్భంలో కలిసిపోతాయి. బీసీలు ఆగ్రహించక ముందే బిల్లును చట్టబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేయుచున్నాము.ఏరియా స్థాయిలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ బ్రాంచ్ కార్యదర్శులు బరపాటి మారుతి, బద్రి బుచ్చయ్య, మరియు రాచర్ల చంద్రమోహన్, రఘురాం, కొత్తపెల్లి రవీందర్, రాందాస్, వెంగళ, కుమారస్వామి, గొర్ల సంతోష్, గొల్ల మహేందర్, కొట్టే శ్రీకాంత్, మల్లేష్, పుప్పాల సంపత్ వివిధ గనులు, డిపార్ట్మెంట్ల ఫిట్ సెక్రటరీలు అసిస్టెంట్ పిట్ సెక్రెటరీలు వినోద్, రమేష్, సురేష్, శ్రీనివాస్, కుమారస్వామి, తాళ్లపల్లి పవన్, లక్ష్మణ్, సిద్ధం అజయ్, తిరుపతి, హనుమంతు, సారంగపాణి, పెట్టం శ్రీనివాస్, దిడ్డి రమేష్, మదన్ శ్రీనివాస్, మనోజ్, భీమన్న, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో సంపూర్ణ బంద్



వెంకటాపురం అక్టోబర్ (18) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో, విజయవంతంగా బీసీ బంద్ సంపూర్ణ బంద్ లో పాల్గొన్న వ్యాపార వాణిజ్య సంస్థలు అన్ని పార్టీలు కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ సిపిఎం సిపిఐ బిజెపి పార్టీ సభ్యులు కార్యకర్తలు సంపూర్ణంగా బందుకు మద్దతు తెలిపి అందులో పాల్గొన్నారు. మరియు కుల సంఘాలు వాడ బలిజ సేవా సంఘం,మరియు కాపు సంఘం ,పెరిక సంఘం, మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున వెంకటాపురం మండల కేంద్రంలో శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలిగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలియజేస్తూ దశలవారి ఉద్యమాలు ఉధృతం చేసి మరోసారి తెలంగాణ ఉద్యమం ఎలా జరిగిందో అంతకన్నా 10 రెట్ల ఎక్కువ ఉద్యమాలు చేయడానికి బీసీ సంఘాలు ముఖ్యంగా అన్ని కుల సంఘాలు మరియు వాడబలిజ సంఘం వెనకాడబోమని తెలియజేశారు. ఈ బంద్ కు సహకరించి మద్దతు తెలిపినటువంటి కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ సీపీఐ పార్టీ నాయకులకు మరియు ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ యొక్క బంద్ శాంతియుతంగా ప్రశాంతంగా జరుగుటకు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి సహకరించిన ఎస్సై కొప్పుల తిరుపతిరావు, గారికి మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ లీడర్ చీడెం మోహనరావు మరియు సయ్యద్ హుస్సేన్ మరియు టిఆర్ఎస్ పార్టీ లీడర్ గంప రాంబాబు మరియు పార్టీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు. కుల సంఘ నాయకులు వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు గారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, మండల అధ్యక్షులు బొల్లె సునీల్, ఉపాధ్యక్షులు డర్ర రవి, సహాయ కార్యదర్శి తోట సతీష్, యువ నాయకులు కొక్కురి ముత్యాలరావు, బానారి సమ్మయ్య, కాపు సంఘ నాయకులు కళాధర్, రావు గార్లపాటి రవి, జక్కుల శ్యాము, వెంకటేశ్వర్లు బోల్లె సారయ్య, సువ్వ వెంకటేశ్వర్లు, కొప్పుల వినోద్, నాగేశ్వరరావు, విజయ్, దినేష్, సాయి, జయరాం, పాండురాజు, నరసింహారావు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అరుదైన ఘనత!




ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన 2025-26 మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటుతూ మరోసారి తమ సత్తాను చాటారు. అన్ని విభాగాలలో ఆధిపత్యం చాటిన శ్రీనిధి స్పోర్ట్స్ టీములు క్రింది విజయాలను సాధించాయి జూనియర్ గర్ల్స్ కబడ్డీ ప్రథమ స్థానంసీనియర్ గర్ల్స్ కబడ్డీ ప్రథమ స్థానంజూనియర్ బాయ్స్ కబడ్డీ ప్రథమ స్థానం జూనియర్ బాయ్స్ వాలీబాల్ ద్వితీయ స్థానంసీనియర్ బాయ్స్ ఖో-ఖో ద్వితీయ స్థానంజూనియర్ బాయ్స్ ఖో-ఖో ద్వితీయ స్థానంసాధించి ప్రతీ విభాగంలో శ్రీనిధి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి ముందంజలో నిలిచి పాయింట్ల ఆధారంగా ఓవర్ ఆల్ చాంపియన్ షిప్ ట్రోఫీని మరోసారి సొంతం చేసుకుంది గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం వరుసగా రెండోసారి ఛాంపియన్స్ గా అవతరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఘనమైన అభినందన కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బి. అంజన బాబుమరియు డైరెక్టర్ చందు మాట్లాడుతూ "శ్రీనిధి విద్యార్థులు విద్యతోపాటు క్రీడా రంగంలోనూ అగ్రగాములుగా నిలవడం గర్వకారణం అని శ్రీనిధి పాఠశాలలో నిరంతర క్రీడలను ప్రోత్సహించడం వలన ఈ విజయం లభించిందని పేర్కొన్నారు.ఈ విజయాలలో నిరాతరం శ్రమించిన క్రీడాకారులను వారికి శిక్షణ అందించిన పి.డి. ప్రవీణ్ కుమార్ మరియు శివ పి.ఈ.టి. కరిష్మా లను కరస్పాండెంట్ అంజన బాబు డైరెక్టర్ చందు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీను ఉపాధ్యాయులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.




# బీసీ రిజర్వేషన్ పై నాటకాలుఆడుతున్న బిజెపి

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ : బందు సందర్భంగా అఖిలపక్ష నాయకులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే విషయంపై బిజెపి పార్టీ నాటకాలు ఆడుతుందని అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు విమర్శించారు. బోనకల్ మండల కేంద్రంలో బీసీ సంఘాలు ఇచ్చిన బీసీ బందులో భాగంగా కాంగ్రెస్ సిపిఐ సిపిఎం టిడిపి బారాస నాయకులు పాల్గొని మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు టిడిపి జిల్లా నాయకులు రావుట్ల సత్యనారాయణ బారాస జిల్లా నాయకులు ఇటికల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఒకవైపు బిజెపి ఎంపీగా ఉన్న ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాలకు మద్దతు ప్రకటించాలని కోరుతూ మరొకవైపు తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వై రామచంద్రరావు బిజెపి తెలంగాణ శాఖ కూడా బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలియజేస్తూ బీసీ రిజర్వేషన్ విషయంలో బిజెపి పార్టీ నాటకాలు ఆడుతుందని వారు విమర్శించారు. గతంలో బీసీ రిజర్వేషన్ల విషయమై ఏర్పాటుచేసిన మండల కమిషన్ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటూ ఇచ్చిన రిపోర్టుకు వ్యతిరేకంగా బిజెపి బీసీ రిజర్వేషన్ పై నాటకాలు ఆడుతున్న బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల కమిషన్ అంటూ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వొద్దంటూ ఊరు ఊరు తిరిగిన సంగతిని బీసీలు మర్చిపోకూడదు అన్నారు. ఏడు శాతం ఉన్నా ఓసీలకు 10% ఈ బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేసినప్పుడు 57% ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి రాజ్యాంగ సవరణ చేస్తే తప్పేందన్నారు. చట్టం చేయాల్సిన బిజెపి వారు కూడా మేము బందుకు సంపూర్ణ మద్దతు ఇస్తానని అనటం ఆస్యాస్పదమన్నారు. బిజెపి పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్లో ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లోకి ఈ చేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి పైడిపల్లి కిషోర్ బాబు జిల్లా కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వరరావు మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, ఆత్మ చైర్మన్ కర్నాటి రామ్ కోటేశ్వరరావు ఏఎంసీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు ఎర్రం శెట్టి సుబ్బారావు యూత్ కాంగ్రెస్ నాయకులు జనప్రియ కుమార్ బద్రి నాయక్ బి.పి నాయక్, మోర్ల వంశీకృష్ణ మాజీ సర్పంచ్ సైదా నాయక్ తోటపల్లి స్వామి,జిల్లా మహిళా కార్యదర్శి చిర్రా ఆదిలక్ష్మి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ జిల్లా మహిళా నాయకురాలు అమరేసి ప్రమీల జిల్లా దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు బోనకల్ గ్రామ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను మండల నాయకులు పిల్లలమర్రి వెంకట అప్పారావు తెల్లాకుల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్ గడ్డి కొప్పుల పుల్లయ్య , ఏసుప్రభు బాబు ఆల్లపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు రాయునోతల మాజీ ఎంపీటీసీ గండు సైదులు సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు పంతు నాయక్ బిల్లా విశ్వనాథం గద్దె రామారావు కూచిపూడి మురళీకృష్ణ సిపిఐ మండల నాయకులు డాబా వెంకటేశ్వరరావు గుంపుల జయరాజు వంగాల కృష్ణ టిడిపి మండల అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ మండల నాయకులు మైనేని రవి బండి రామారావు బారసా నాయకులు బంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# శివాలయం ప్రారంభోత్సవానికి గవర్నర్ కు ఆహ్వానం

చిన్న వయసులో గోశాల మందిర్ నిర్మాణం అభినందనీయమని ప్రశంసించిన గవర్నర్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు దీపావళి సందర్భంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జాట్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి సందర్భంగా మీకు మీ కుటుంబ సభ్యులందరికీ శుభాలు కలగాలని గవర్నర్ కూడా మమ్మల్ని ఆశీర్వదించారు.శనివారం మధ్యాహ్నం భాగ్యనగర్ లోని రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశాము.ఈ సందర్భంగా కుల్కచర్ల మండలంలోని గణపురంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం మందిర ప్రారంభం, గోశాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రావాలని ఆహ్వానించాము.దీనికి స్పందించిన గవర్నర్ సమయాన్ని బట్టి ఆలోచిస్తానని మీరు దైవకార్యంలో ముందుకు సాగండని అన్నారు.గో సేవ చేయడం దైవ సేవ చేయడంతో సమానమని కొనియాడారు.ఎంతో కష్టపడి ఆర్థిక వనరులు సమకూర్చి,మందిరం నిర్మాణం చేయడం గొప్ప విషయం" అని అభినందించారు.అలాంటి మందిరాలు గ్రామ గ్రామాన నిర్మాణమై,ప్రజలంతా భగవంతుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. చిన్న వయసులోనే మందిర నిర్మాణాలు చేయడం సంతోషకరం" అని గణపురం రాఘవేంద్ర గౌడ్ ను గవర్నర్ మెచ్చుకున్నారు.కష్టాలు ఎన్ని ఎదురైనా కూడా కార్య రంగంలో వెనకడుగు వేయరాదని జిష్ణుదే వర్మ మార్గదర్శనం చేశారు. గవర్నర్ ని కలిసిన సమయంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలస్వామి,ఘనపూర్ యువజన సంఘాల నాయకులు దండు శివ కూడా ఉన్నట్లు రాఘవేందర్ గౌడ్ తెలిపారు.గవర్నర్ మాటలు నాలో మరింత స్ఫూర్తినిచ్చాయని అన్నారు.దైవ కార్యముల నిర్వహణలో తాను మరింత ముందుకు సాగుతానని రాఘవేందర్ పేర్కొన్నారు.

# మర్రిగూడ లో బీసీ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేయాలని సిపిఎం , బి ఆర్ ఎస్ ,తెదేపా ,కాంగ్రెస్ ,సిపిఐ బిజెపి, ఎమ్మార్పీఎస్ వివిధ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ, షెడ్యూల్ లో చేర్చాలని శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వట్టిపల్లిచౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ర్యాలీగా వెళ్లి నిర సన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా బీజేపీ అడ్డుకుంటుందని వివిధ పార్టీలు ప్రజా సంఘాల వారు అన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదని వారు అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించ గవర్నర్కు పంపిస్తే దానిని కూడా కేంద్రానికి పంపించారని రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో 9 ని ,విడుదల చేసిందన్నారు. ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని , ఆస్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని బిసి రిజర్వేషన్లు అమలు చేయ వలసిన బాధ్యత బిజెపి పార్టీపైనే ఉందన్నారు. అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మర్రిగూడ మండల మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ సిపిఎం మండల కమిటీ సభ్యులు రామలింగాచారి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ,మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దండు జగదీష్ ,మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, చెరుకు లింగం గౌడ్ ,తెదేపా మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ,పుప్పాల యాదయ్య, కాసర్ల అంజయ్య, సత్తయ్య, సిపిఐ నాయకులు బుర్ర శేఖర్ ,బీసీ సంఘం నాయకులు ముత్యాలు గౌడ్ ,జమ్ముల వెంకటేష్ ,బీసీ సంఘం నాయకులు పందుల రాములు గౌడ్, దామెర లక్ష్మి ,నీలకంఠం రాములు, రాఘవేంద్ర, కృష్ణయ్య, మారగొని రామన్న, ఏర్పులఅంజయ్య, శంకర్ వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వలిగొండలో తీవ్ర ఉద్రిక్తత మధ్య

బీసీబంద్ విజయవంతం.వలిగొండ అక్టోబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త బంధు కార్యక్రమంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బందు కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత మధ్యవిజయవంతం చేయడం కోసం ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించడంతో.ఘర్షణజివాతావరణం చోటు చేసుకోవడం జరిగింది ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ సిపిఐ సిపిఎం బీఎస్పీ ఒకవైపు ఉండగా మరొకవైపు బిజెపి ఇరువర్గాలువిడివిడిగా కార్యక్రమాలు చేస్తూ రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. దీనితో రహదారి పైన చాలా దూరం వాహనాలు రోడ్డుపై నిలిచిపోయాయి. దీనితో వాహనదారులు ఇబ్బంది పడ్డారు ఇరు వర్గాల మధ్య డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో రాస్తారోకో రసాభాసగా మారింది. ఇది గమనించిన స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ జోక్యం చేసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరికాంగ్రెస్ నాయకులునూతి రమేష్ కంకల కిష్టయ్య చెరుకు శివయ్యపాశం సత్తిరెడ్డి బోళ్లశ్రీనివాస్. కాసుల వెంకన్న కొండూరు భాస్కర్సిపిఎం నాయకులు సిర్పంగి స్వామి మద్దెల రాజయ్య తుర్కపల్లి సురేందర్ సిపిఐ నాయకులు ఎలగందుల అంజయ్య పోలె పాక యాదయ్య సాయికుమార్ బి ఎస్ పి నాయకులు సుక్క శ్రీకాంత్ గుండు కృష్ణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెర్ల రామచందర్. బిజెపి నాయకులు బోళ్ల సుదర్శన్. బందారపు లింగస్వామి రాచకొండ కృష్ణ బచ్చ శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు





# బిజెపి ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రజా సంఘాల డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం బిసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపుమేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ సిపిఐ ఎంఎల్ మార్క్స్ పార్టీ ఆధ్వర్యంలో బందు నిర్వహించినారు బిసిల 42 %రిజర్వేషన్లను అడ్డుకున్న దోషి బిజెపి,మోడీ..రాష్ట్రంలో కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న బీజేపీకి బీసీలపైన ప్రేమ కంటే కుట్ర రాజకీయలు చెయ్యడంలో దిట్టతెలంగాణలోని బీజేపీకి చెందిన 8 ఎంపీ లు, ఇద్దరు కేంద్ర మంత్రులు,8 ఎమ్మెల్యేలు లు రాజీనామలు చెయ్యలి అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకు వెళ్ళడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం. అయిందని బస్టాండ్ దగ్గర కేంద్ర బిజెపి నాయకుల శవయాత్ర చేసినారు అనంతరం దిష్టిబొమ్మను దహనం చేసినారు పోలీసులు వచ్చి దిష్టిబొమ్మను లాక్కున్నారు. పోలీసులకు వామపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం బస్టాండ్ నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ.కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల సవితి తల్లి ప్రేమను చూపుతూ బీసీల అభివృద్ధికి ఆటంకంగా మారింది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర బంద్ జరుగుతుంటే బీసీలకు రిజర్వేషన్లకు చట్ట బద్దత కల్పించే స్థానంలో ఉన్న బీజేపీ పార్టీ మద్దతుగా ర్యాలీలో ప్రదర్శనలో పాల్గొనడం చాలా హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రంలో బిజెపి ప్రజాప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి చెయ్యకుండా చాతకని ప్రతి నిధులు ఉన్నారు. ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు మీకు బీసీల పట్ల ప్రేమ ఉంటే, రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే మీ పదవులకు రాజీనామాలు చేసి తమ చిత్త శుద్ధి చుపించుకోవాలి. కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల తమ వైఖరి మార్చుకోవాలని లేకుంటే ప్రజా పోరాటాలతో బిజెపికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం జరుగుతుంది. అని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి,లాల్ కుమార్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి,కామిళ్ల జయ రావు ఐఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి,జాడి దేవరాజ్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ,గోమాస ప్రకాష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, దుంపల రంజిత్ కుమార్, కె. ప్రేమ్ కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మీడివెల్లి రాజ్ కుమార్ పాయిరాల రాములు, ఈ రాజేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శ్రీనివాస్,శ్రీకాంత్,బ్రహ్మానందం,తిరుపతి రెడ్డి,మల్లన్న,సురేందర్, ఐ ఆర్ సి పి నాయకులు తాడురి పోషన్న,తిరుపతి,రామన్న,శ్రీనివాస్,రాజన్న,ప్రకాష్, పాష,రమేష్,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఎం రాములు, ప్రభాకర్,మహేష్,బీసీ సంఘాల నాయకులు కనుకుంట్ల మల్లన్న,కొండయ్య,వీర స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# పత్తి రైతులను ఆదుకోవాలి సిపిఎం

మదుపల్లి గోపాలరావు సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి.. ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర మండలం మల్లారం గ్రామంలోని పత్తి పంటచే లను సిపిఎం పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి, మదుపల్లి గోపాలరావు రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతివృష్టి వల్ల జిల్లా వ్యాప్తంగా పత్తి పంట పెసర మరియు ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ప్రతి పంట ఎకరాకు 25 నుండి 30 వేల ఖర్చులు రాగా కేవలం ఒక ఎకరాకు ఒకటి లేదా రెండు క్వింటాలు దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. కౌలు రైతులను అతివృష్టి ప్రభావం తీవ్ర ఇబ్బందులకు అప్పులకు గురిచేసిందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు పత్తి రైతులు వైపు కన్నెత్తి చూడటం లేదు రైతులు నష్టపోతున్నారన్న విషయం కనీసం గుర్తించడం లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అతివృష్టి వల్ల నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే గ్రామాలలోకి వెళ్లి పత్తి పంట జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర పార్టీ శాఖ కార్యదర్శి షేక్ ఉద్దండ సాహెబ్ మద్ది అప్పారావు గుండ్లపల్లి వెంకటేశ్వర్లు చిరుమామిళ్ల రాము మద్ది సత్యనారాయణ కొంగర రంగయ్య ఎర్ర నాగుల నరసింహారావు శీను నల్లమల శ్రీనివాసరావు రమేష వెంకట్ రాములు షేక్ సైదులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హంగులతో కస్తూర్బా గాంధీ పాఠశాల..!

మర్రిగూడ మండలంలో సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో నిర్మాణం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల: ప్రారంభం చేయనున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ, మండల కేంద్రంలోకోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల రూపు రేఖలు మారిపోయాయి. 11 సంవత్సరాలుగా ఆ బాలికల పాఠశాల విద్యార్థులు ఇరుకైన గదుల్లో ఉంటూ ఎంతో మానసిక వేదనకు గురై విద్యను అభ్యసించిన పరిస్థితి. కొంతమంది విద్యార్థులు ఇక్కడ నుండి అడ్మిషన్ క్యాన్సిల్ చేసుకున్న పరిస్థితి.విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠశాలను సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకొని పరిస్థితిని గమనించి తక్షణమే అభివృద్ధి పనులకు పరుగులు పెట్టించాడు. సుమారు రెండు కోట్ల రూపాయలతో 9 నూతన తరగతి గదులను నిర్మించి ఇన్వర్టర్ ఏర్పాటు చేయించారు. 300 మంది విద్యార్థుల కోసం 180 బెడ్ లను ఏర్పాటు చేస్తున్నారు. కార్పొరేట్ హాస్టల్ మాధురి 18 బాత్రూంలు, 18 టాయిలెట్స్ నిర్మించారు. విలాసవంతమైన వాష్ ఏరియాను నిర్మించారు. స్కూల్ భవనంపై త్రాగునీటి కోసం 12,000 లీటర్ల సామర్థ్యం గల రెండు హెవీ ట్యాంకులను ఏర్పాటు చేయించారు. ఆడ కూతుళ్లకు ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇంటిలో ఉండే ఇండియాలో టాప్ కంపెనీ అయినా ఏవో స్మిత్ 300 లీటర్ల కెపాసిటీ గల గ్రీజర్ ను పాఠశాల భవనంపై ఏర్పాటు చేయించారు. న్యాప్కిన్ ఇన్సింట్రేటర్, పాఠశాల పాఠశాల భవనం మొత్తం అమరాన్ కంపెనీ ఇన్వర్టర్ నిర్మించారు. రెండు ఎకరాలకు గ్రౌండ్ ప్రిపేర్ చేయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. చుట్టూ కాంపౌండ్ వాల్ లక్ష లీటర్ల కెపాసిటీ గల సెప్టిక్ ట్యాంక్, 60 వేల లీటర్ల ఇంకుడు గుంత, వంట మనుషులకు ఇబ్బంది కలగకుండా కిచెన్ కు డైరెక్ట్ మిషన్ భగీరథ వాటర్ ఏర్పాటు. పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ జరిగేటటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు. పాఠశాలకు ఒక సెక్యూరిటీ రూము, ఒక కొత్త బోరు, పాఠశాల గేటును వాస్తు ప్రకారంగా ఏర్పాటు చేసి. పాఠశాల రూపురేఖలే మార్చేశారు. అంతేకాకుండా ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు సౌకర్యంగా ఉండడం కోసం బార్బిక్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు.



# రక్త దాన శిబిరం విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్:- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారం తో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్త దాన శిబిరం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని %ా×% పొదిలి వెంకన్న రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా. మనిషి ప్రాణాలు నిలబెట్టడం తో పాటు సంపూర్ణ ఆరోగ్యం తో జీవిస్తారు అని ప్రతి మనిషి 3నెలల కు ఒకసారి రక్త దానం చేయాలని, అనేక ప్రాంతాల్లో రక్త దానం మీద అవగాహన లేదు అని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని, ఎన్నో ఏళ్ళుగా తలసేమియా చిన్నారులకు, ప్రభుత్వ హాస్పిటల్ లో ని గర్భిణీ స్త్రీలకు రోగుల కొరకు ప్రతి నెల రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ దానమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, ఆశ్రయ సేవా సొసైటీ సభ్యులను ప్రత్యేకం గా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని, మా పూర్తి సహకారం ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఇరుగు లెనిన్,ఖద్రు నాయక్ మారుపల్లి ప్రేమ్ కుమార్ ఆళ్ల మోహన్ రావు జెట్టం పుల్లయ్య మలకాపు రవి, సంస్థ నిర్వాహకులు ఇరుగు నవీన్ తగరం రమేష్ కనకం జయ సూర్య, కటకం రత్నాకర్ గణపారపు మురళీభాను తేజ, హరి కృష్ణ తదితర యువకులు పాల్గొన్నారు.







## మంచిర్యాల డిసిసి అధ్యక్షుడి కోసం 29 దరఖాస్తులు

# ఎఐసిసి పరిశీలకుడు నరేష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణంలో శనివారం నార్తిన్ హోటల్ లో పాత్రికేయుల సమావేశం లో ఏఐసీసీ అబ్జర్వర్ డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా డీసీసీ పదవి కోసం దాదాపు 29 మంది అప్లికేషన్స్ ఇవ్వడం జరిగిందని అప్లికేషన్స్ ఇచ్చిన వారితో నేను ముఖాముఖి మాట్లాడడం జరిగిందని అప్లికేషనులను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎంపీ రాహుల్ గాంధీ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో సమావేశం చేసిన 15రోజుల తరువాత డీసీసీ అధ్యక్షుల పదవి ఖరారు చేస్తామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్ అదువాల జ్యోతి , పీసీసీ అబ్జర్వర్ డా, పులి అనిల్ కుమార్ జిల్లా, బ్లాక్, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# పేరూరు వంతెన తెగిపోయిన కానీ కాలినడకన వెళ్లి విధులు నిర్వహిస్తున్న పశు వైద్యాధికారులు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:18 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం (అనుముల)హాలియా మండలంలోని పేరూరు గ్రామ మార్గమధ్యమంలోని పేరూరు వాగు పై వంతెన అకస్మాత్తుగా వర్షాల వలన కూలిపోవడం జరిగినది, రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడినప్పటికీ తేది 17/10/2025 శుక్రవారం రోజు డాక్టర్.మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది యం ఏ. హమీద్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ %ం% టీం తిరిగి వెనక్కి వెళ్లకుండా కాలినడకతో పేరూరు గ్రామానికి చేరుకొని అన్ని పశువులకు గాలికుంటు నివారణ టీకాలు చేసి వృత్తిపట్ల తమకున్న నిబద్ధతను విధి నిర్వహణ పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటారు. జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి. వి. రమేష్ గారు పశువైద్య సిబ్బందిని ప్రశంసిస్తూ జిల్లాలో అన్ని గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు అందించాలని రైతులందరూ ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.









RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 19 అక్టోబర్ 2025



# కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదు

రాష్ట్ర బీసీ బంద్ లో బిజెపి నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్18) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు సాధనకై బీసీ జేఏసీ ఇచ్చినటువంటి తెలంగాణ బందుకు మద్దతు తెలుపుతూ ఈరోజు బందులో పాల్గొన్న బిజెపి మండల నాయకులు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్లు లో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసి ఆరోజు అధికారంలోకి రావడం జరిగింది అధికారంలో వచ్చిన కాడి నుంచి బీసీలను మభ్యపెడుతూ బీసీలను మోసం చేసే కుట్ర పన్నుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కార్ అవలంబిస్తున్నటువంటి బీసీ వ్యతిరేక విధానాలని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది స్థానిక సంస్థల ఎన్నికలు గడువు పూర్తి అయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా మోసపూరిత హామీల తోటి బీసీలను 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతుంది తప్పితే ఈ కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి అనేది లేదు అని ఏ రోజుకైనా బీసీలకి న్యాయం చేసే పార్టీ బిజెపి పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, జిల్లా ఓబిసి మోర్చ నాయకులు ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, కురుకుల చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం శనివారం ప్రజాతంత్ర న్యూస్ అక్టోబర్/18కాంగ్రెస్ బిజెపి పార్టీలపై ధ్వజమెత్తిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అమరేందర్ యాదవ్.అశ్వాపురం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ తలపెట్టిన బంద్ లో భాగంగా అశ్వాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు . కొత్తగూడెం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ రిజర్వేషన్ల అంశాలపై కాంగ్రెస్, బిజెపి కపట రాజకీయాలు చేస్తూ బీసీలను మోసం చేస్తున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే విధించిన కాంగ్రెస్ పార్టీ న్యాయ స్థానాలపై నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి కి బీసీల పై ఉన్న చిత్తశుద్ధి ఏమిటో తెలుస్తుందని ఆయన ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ కంచికట్ల. డాక్టర్ బాబు. గద్దల రామకృష్ణ తదితరులు డిమాండ్ చేశారు

# బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్న తెలంగాణ రాజకీయ పార్టీలు.



అని బీసీ నాయకులను ప్రశ్నిస్తున్న వంజరి కొండల్. మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి. శివంపేట మండల కేంద్రానికి చెందిన రాజకీయ నాయకుడు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18: మెదక్ జిల్లా.బీసీలపై ప్రేమ ఉంటే మీ మీ పార్టీ పదవులకు రాజీనామా చేసి బీసీ రిజర్వేషన్ల పోరాటానికై సిద్ధం కండి. కనీసం మాటలకే పరిమితం అవుతున్న బిసి రాజకీయ నాయకులు, వివిధ పార్టీలో ఉన్న బీసీ నాయకులు తక్షణమే రాజీనామా చేయాలి. రేపు అనగా అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే బీసీ రిజర్వేషన్ల ధర్నా కార్యక్రమంలో తెలంగాణలో ఉన్న కాంగ్రెస్,బిజెపి, టిఆర్ఎస్, టిఆర్పి, మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ కూడా సంపూర్ణ బంధు ప్రకటించారు. ఈ విషయం చాలా సంతోషకరమైన విషయం. ఎప్పుడూ కూడా భారతదేశంలో ప్రతిపక్షాలు బందుకు పిలుపునివ్వడం సహజం. కానీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఉన్నప్పటికీ కూడా బందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. అన్ని పార్టీలలో బీసీ నాయకులు బాగానే ఉన్నారు, పదవులు అనుభవిస్తున్నారు, కానీ ఇక్కడ అసలు విషయం ఏమిటంటే దొంగలు ఎవరు, కాంగ్రెస్ పార్టీనా, బిజెపి పార్టీనా, బిఆర్ఎస్ పార్టీనా, టిఆర్పి పార్టీన అసలు దొంగలెవరు, ఏ పార్టీ అయినా కానీ ఎప్పుడు అయితే బీసీ ప్రజలకు మేలు చెయ్యాలనుకున్నప్పుడు, ఏ పార్టీలో ఉన్నప్పటికీ కూడా మీరు పదవులను వదిలి, పార్టీని వదిలి, బీసీ రిజర్వేషన్లపై, బీసీ యొక్క ఆత్మగౌరవకై, బీసీ ప్రజల సంక్షేమానికై,బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, టిఆర్పి, తెలంగాణలోని వివిధ పార్టీల కు చెందిన నాయకులు ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ లు బీసీల నాయకులు బీసీల రిజర్వేషన్లపై ముందుకు వచ్చారా, అని తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీసీ నాయకులను ముక్కు సూటిగా ప్రశ్నిస్తున్న మూడు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం కలిగిన రాజకీయ నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్, శ్రీ సహకార ఆంజనేయ దేవాలయ మాజీ చైర్మన్, శివంపేట మండల సీనియర్ రాజకీయ విశ్లేషకులు, శివంపేట మండల కేంద్ర తాజా మాజీ వార్డ్ మెంబర్ వంజరి కొండల్ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులను ముక్కుసూటిగా పత్రికా ప్రకటనలో ప్రశ్నించారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్సాధించే వరకు పోరాటం ఆగదు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం.మండల శనివారం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/18.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు:ఒరుగంటి బిక్షమయ్య.. సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్.. అశ్వాపురం: బీసీలకు 42% రిజర్వేషన్ అమలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆగదు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ అన్నారు. శనివారం బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీలు పిలుపుమేరకు అశ్వాపురం లో బంద్ విజయవంతం అయింది.ఈ సందర్భంగా బందులో పాల్గొని మాట్లాడిన బిక్షమయ్య, ఢిల్లీలోని జంతర్ మంతర్ లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు జరగాలని ధర్నా నిర్వహించడం జరిగిందని, ఈ యొక్క ధర్నాలో వంద మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొనడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరగాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, జంతర్ మంతర్లో రెండు రోజులు ధర్నా చేసినప్పటికీ రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం ఎదురుచూసిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపు లేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని ఆయన అన్నారు. అఖిలపక్ష బందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం అభినందనీయమని అన్నారు. ఈ యొక్క బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,తూము పెద్ద రాఘవులు, బేతం రామకృష్ణ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, ఆవుల రవి,బారాజు సంపత్,సమకూరు వెంకన్న,తెల్లం వీరభద్ర,మల్లేష్, తాటిబోయిన వెంకటేశ్వర్లు,భూతం వెంకటేశ్వర్లు, కుంజా జాను, కాళిదాస్,జనసమితి నాయకులు కరుణాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి మరియుకాంగ్రెస్, సిపిఐ, జన సమితి పార్టీల నేతలు మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు





# బీసీరిజర్వేషన్లకు మద్దతుగా బంద్ విజయవంతం

– కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మసాగర్ లో శాంతియుత ర్యాలీప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఎస్సీ కాలనీ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ధర్మసాగర్ బస్టాండ్‌లోని అమరవీరుల స్తూపం వరకు కొనసాగింది. బీసీ రిజర్వేషన్ల రద్దు ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ బీసీలకు న్యాయం చేయాలి,సామాజిక న్యాయమే రాజ్యాంగ బలం వంటి నినాదాలు చేస్తూ కార్యకర్తలు, నాయకులు ముందుకు సాగారు. మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కొలిపాక రమేష్, దొంతి రాజు, బొడ్డు కుమార్, వనమాల బొడ్డు ప్రేమ్ రాజ్, కోమూరు రాజు, అజిత్ రెడ్డి, మాచర్ల రవి, బొడ్డు సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధమైన హక్కులు. వాటిని రద్దు చేయడం లేదా తగ్గించడం అనేది సామాజిక న్యాయంపై దాడి చేసినట్లే. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పక్షాన నిలుస్తుంది. బీసీల హక్కుల పరిరక్షణ కోసం మేము నిరంతరం పోరాటం చేస్తాం అని తెలిపారు.నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం బీసీలను తక్కువచేసే విధానాలను అనుసరిస్తోందని, బీసీ వర్గాల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాలు చేపడుతుందని పేర్కొన్నారు.ర్యాలీ శాంతియుతంగా కొనసాగి ప్రజల నుండి మద్దతు లభించింది..

# రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ సక్సెస్ మద్దతు ప్రకటించిన వ్యాపారస్తులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్వహించిన రాష్ట్ర బందు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం నుండే పట్టణ ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించి సూపర్ బజార్, రాజీవ్ ఉదయం చౌక్,బి జోన్ సెంటర్, శ్రీనివాస గార్డెన్ క్యాతనపల్లి క్రాస్ రోడ్డు వరకు గద్దెరాగడి ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు బంధు చేయాలని కోరినారు వ్యాపారస్తులు కూడా స్వచ్ఛందంగా షాపులు మూసి వారి మద్దతు ప్రకటించినారు ముందస్తు జాగ్రత్తగా పట్టణ ఎస్సై రాజశేఖర్ ఇలాంటి అల్లర్లు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఒద్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ కులగనసలో రాష్ట్రంలో 56 శాతం బీసీ లు ఉన్నారని తేల్చి వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వము చేసిన అన్ని ప్రయత్నాలను కొంతమంది దుర్మార్గులు,బీసీ వ్యతిరేకులు కోర్టులలో కేసులు వేసి బీసీ ల హక్కులను కాలరాస్తున్నారని, చట్టసభల్లో ఆమోదం పొందిన రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వము, గవర్నర్ కావాలనే ఆలస్యం చేసి బీసీల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రపన్నారని ఆరోపించారు క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా బీసీ బందుకు అన్ని విధాలుగా మద్దతు తెలిపినారు ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్,నీలం శ్రీనివాస్ గౌడ్,మెట్ల సుధాకర్,గోపతి బానేష్,గోపు రాజు%%,కనకం వెంకటేశ్వర్లు,కుర్మ సురేందర్, పలిగిరి కనకరాజు, బత్తుల వేణు, బొద్దుల ప్రేంసాగర్,మేకల శ్రీను, బత్తుల శ్రీను,రామ్ సాయి,నాగేష్,నారాయణ, రాజన్న,హరిప్రసాద్,గోళ్ళ మల్లేష్, బీమా మల్లేష్,రామస్వామి, కనుకుట్ల కనకయ్య,పందిరి లింగయ్య, నేరెళ్ల చంద్రయ్య,కునారపు శివ, గుర్రం అనిల్,బింగి రమేష్, కుల సంఘాల నాయకులు, వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపులు

పెన్షనర్లకు 'డిజిటల్ సాధికారత' కల్పించడమే లక్ష్యం! ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 18 /కొత్తగూడెం: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా దేశవ్యాప్తంగా పెన్షనర్లలో "డిజిటల్ సాధికారత" పెంచే ఉద్దేశంతో అవగాహన క్యాంపులను నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా, సింగరేణి సంస్థ మరియు సిఎంపిఎఫ్ఓ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ పెన్షనర్ల కోసం ప్రత్యేక డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపులను నిర్వహించనున్నట్లు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ %c% సిపిఆర్ఎంఎస్ జి.వి.కిరణ్ కుమార్ మరియు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్ కుసుంభ ఒక ప్రకటనలో తెలిపారు. -పెన్షనర్లు తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించే విధానంపై అవగాహన కల్పించడం.క్యాంపుల నిర్వహణ తేదీలుపెన్షనర్ల సౌలభ్యం కోసం వివిధ ఏరియాలలో క్యాంపుల నిర్వహణ తేదీలను ప్రకటించారు: కార్పొరేట్ ఏరియా: నవంబర్ 06, 2025,ఇల్లందు ఏరియా: నవంబర్ 11, 2025, కొత్తగూడెం ఏరియా: నవంబర్ 14, 2025,మణుగూరు ఏరియా: నవంబర్ 19, 2025 సింగరేణి సంస్థ మరియు సిఎంపిఎఫ్ అధికారులు ఈ క్యాంపుల ద్వారా పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, డిజిటల్‌గా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే పద్ధతిని నేర్చుకోవాలని కోరారు.



# నర్సాపూర్ లో తెలంగాణ బంద్ సంపూర్ణం.

మొదటిసారి బీసీలంతా ఏకమైన పరిస్థితి.ఇక మిగిలింది బీసీల రాజ్యాధికారమే.తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి బసాపురం నగేష్ ముదిరాజ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18:మెదక్ జిల్లా. నర్సాపూర్ లో బీసీలు చేపట్టిన బంధు సంపూర్ణంగా ముగిసింది తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి బిసి బంధు అని చెప్పుకోవచ్చు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జరిగిన బందు ఆ తర్వాత ఇప్పుడే చూస్తున్నాం పూర్తిగా బందు అని చెప్పవచ్చు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో బంద్ సంపూర్ణంగా ముగిసింది. అన్ని కుల సంఘాలతో అన్ని బీసీ సంఘాలతో బందు సంపూర్ణం జరిగింది. ఎక్కడికక్కడ బస్సులు రోడ్ల మీదకి రాకుండా వర్తక వ్యాపార వాణిజ్య కార్యకర్తలు లేకుండా బందు సంపూర్ణంగా ముగిసింది అని చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు బీసీలు వచ్చిన పరిస్థితి ఉంది.అని చెప్పుకోవచ్చు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కావచ్చు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కావచ్చు బీసీ ప్రజలను మోసం చేసుకుంటూ ముందుకు వెళ్తా ఉన్నాయి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం కేంద్ర సర్కార్ పై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర సర్కార్ తో కలిసి పోరాటం చేస్తేనే మనం ఈ ఫలితం వస్తుంది.దానికోసం ఎంత దూరమైనా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు వెళుతుంది.అనడంలో ఏమాత్రం సందేహం లేదు తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులుగా నియమితులైన తర్వాత బీసీల కోసం ఎంత చేయాలో మా పార్టీ అంత చేస్తుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మా%శీ%కిడి రాములు ముదిరాజ్,కుమ్మరి భూషణం, కురుమ ఆనంద్ ,నవీన్ దొడ్ల నారాయణరెడ్డి ,పాంపల్లి సురేష్, శివ ముదిరాజ్, కమలయ్య గారి సురేష్ ,పవన్ నాయక్ ,చింతకుంట రవి ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## మద్దికుంట గ్రామంలో. బీసీ బంద్ విజయావంతం

## ఓబీసీ సెల్ అధ్యక్షులు బండి ప్రవీణ్.

రామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా.రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామంలో. ఓబీసీ సెల్. అధ్యక్షులు బండి. ప్రవీణ్ ఆధ్వర్యంలో మద్దికుంట గ్రామం లో పలు దుకాణాలు. వ్యాపార సముదాయలు గ్రామంలో స్వచ్ఛందాగా మూసివేశార్. ఈ కార్యక్రమం లో. బీసీ. నాయకులు. గుండెబోయిన. లింగం. మైసి. బాబు. తోట. వెంకటి. మోసినిపల్లి. రాజేందర్. తదితరులు. నాయకులు పాల్గొన్నారు.



# పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 18) పురుగు మందు సేవించి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ఆరేపల్లిలో శనివారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన మష్కరి లక్ష్మయ్య(57) వ్యవసాయం చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు.ఇతనికి ఇద్దరు భార్యలున్నారు.ఇటీవల కొంతకాలంగా మద్యానికి బానిసగా మారడంతో ఇంట్లో తరచూ చిన్న పాటి గొడవలు జరుగుతున్నాయి.లక్ష్మయ్య ఈనెల 16న మద్యం సేవించి ఇంటికి రాగా మద్యం తాగొద్దని కుటుంబీకులు అనడంతో మనస్తాపం చెంది ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.గుర్తు తెలియని పురుగు మందు సేవించి ఇంటికి వచ్చాడు.లక్ష్మయ్య నోటి నుంచి నురగలు వస్తుండగా కుటుంబీకులు గమనించి చికిత్స కోసం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మర్రిగూడ లో బీసీ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేయాలని సిపిఎం , బి ఆర్ ఎస్ ,తెదేపా ,కాంగ్రెస్ ,సిపిఐ బిజెపి, ఎమ్మార్పీఎస్ వివిధ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ, షెడ్యూల్ లో చేర్చాలని శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వట్టిపల్లిచౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ర్యాలీగా వెళ్లి నిర సన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా బీజేపీ అడ్డుకుంటుందని వివిధ పార్టీలు ప్రజా సంఘాల వారు అన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదని వారు అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను ఆమోదించ గవర్నర్కు పంపిస్తే దానిని కూడా కేంద్రానికి పంపించారని రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో 9 ని ,విడుదల చేసిందన్నారు. ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని , ఆస్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని బిసి రిజర్వేషన్లు అమలు చేయ వలసిన బాధ్యత బిజెపి పార్టీపైనే ఉందన్నారు. అనంతరం మర్రిగూడ మండల కేంద్రంలో వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మర్రిగూడ మండల మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ సిపిఎం మండల కమిటీ సభ్యులు సల్వోజ్ రామలింగాచారి ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ,మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దండు జగదీష్ ,మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్, చెరుకు లింగం గౌడ్ ,తెదేపా మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ , నక్క తిరుపతయ్య,పుప్పాల యాదయ్య, కాసర్ల అంజయ్య, సత్తయ్య, సిపిఐ నాయకులు బుర్ర శేఖర్ , కొండల్,సిరిపంగి శ్రీనివాస్ బీసీసంఘం నాయకులు ముత్యాలు గౌడ్ ,జమ్ముల వెంకటేష్ ,బీసీ సంఘం నాయకులు పందుల రాములు గౌడ్, దామెర లక్ష్మి ,నీలకంఠం రాములు, రాఘవేంద్ర, కృష్ణయ్య, మారగొని రామన్న, ఏర్పులఅంజయ్య, శంకర్ వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# బిసి రాజ్యాధికారం కోసం ఉద్యమాలు చేద్దాం.. ఆంజనేయులు



బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని... బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు మాట్లాడుతూ.....తెలంగాణలో 42% రిజర్వేషన్ల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో మండల కేంద్రాల్లో బంద్ జోరుగా కొనసాగింది. వివిధ వ్యాపార, విద్యా సంస్థలు, పాటించాయి. శనివారం మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బండ ఆంజనేయులు అధ్యక్షతన,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి,శ్రీశైలం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 67% ఉన్న బీసీ జాతికి న్యాయం చేయడానికి 42% రిజర్వేషన్లపై అగ్రకులలు అడ్డుకుంటున్నార అని ఆరోపించారు. చట్టవిరుద్ధమైన అడ్డంకులను అధిగమించి పోరాటం కొనసాగిస్తామని, ప్రతి బీసీ విజయానికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ విజయవంతం కాగా, 42% రిజర్వేషన్ల సాధనకు రాజకీయ–సామాజిక మద్దతు మరింత బలం చేకూరింది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదం మరియు న్యాయపరమైన క్లారిటీ కోసం బిల్లు పెండింగ్‌లో ఉన్నా, రాజకీయ వర్గాలు, సామాజిక సంఘాలు బీసీ రిజర్వేషన్ల కోసం ఘనంగా పోరాటం కొనసాగిస్తాయని భావిస్తున్నమన్నారు. ఈ నేపథ్యంలో బీసీ సంఘాలు, రాజకీయ నాయకులు 42% రిజర్వేషన్లు సాధించే వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పూర్తి స్థాయి ఉద్యమం చేస్తామని ప్రకటించారు.ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.అయితే ఇక్కడ కూడా ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 50 శాతంరిజర్వేన్లతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసిందని. ఏమైనామెరిట్స్ ఉంటే హైకోర్టులో వాదనలు వినిపించుకోవచ్చని సూచించిందన్నారు.ఫలితంగా రిజర్వేషన్ల పెంపు అంశం మరింత సంక్లిష్టంగా మారిందని తాజాపరిణామాలపై బీసీ సంఘాలు తీవ్ర స్థాయిలో ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ జీవోపై హైకోర్టు స్టేఇవ్వడంతో పాటు సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వ పిటిషన్ పక్కన పెట్టడంతో బీసీ సంఘాలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తోంది.ఇందులో భాగంగా 135 బసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాల మద్దతు తెలుపుతూ రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చాయి. బీసీలంతా కలిసి బంద్ విజయవంతం అలాగే ఈ బంద్ అన్ని పార్టీల మద్దతును కోరడంతో అన్ని పార్టీలు మద్దతును ప్రకటించాయని అన్నారు. వ్యాపార, వాణిజ్య, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించి సహకరించడంతో బీసీ సంఘాలు, సంపూర్ణంగా మద్దతు తెలిపివిజయవంతం చేశారని తెలిపారు.రాజ్యాంగ సవరణ ద్వారానేబీసీ రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని డిమాండ్ చేశారు. ఎస్ టి ఎస్ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ, కాకి దశరథ ,అచ్చన్న పాండు, ఎడ్ల బాబురావు మన్నే జయేందర్, రామ్ చందర్ శ్రీనివాస్, బుట్టి బాలరాజ్ నిమ్మ అంజిరెడ్డి,గౌర ప్రభాకర్, సరికొండ మల్లేష్, పాండు, జగన్ అమరేందర్ ఆంజనేయులు వెంకటేష్ గౌడ్ రవి జంగయ్య,రవి గౌడ్,మల్లేష్,ప్రశాంత్, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 19 అక్టోబర్ 2025

# శివయ్య గూడెంలో నీటి సమస్యను తీర్చిన ముదిరాజ్ అంజన్న.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం, శివయ్య గూడెం తండాలో గత కొన్ని రోజులుగా నీటి కొరత ఉందని తండావాసుల ద్వారా తెలుసుకొని, మరియు గ్రామపంచాయతీ నిధులు కొరత ఉందని, శివయ్య గూడెం తండావాసులు, యువకులు లచ్చిరెడ్డి శివయ్య గూడెం ఉమ్మడి గ్రామపంచాయతీకి చెందిన ముదిరాజ్ అంజన్న 10,000 వేల రూపాయలతో కాలిపోయిన మోటార్ను బాగు చేయించి, కొత్త స్టాటర్ తెప్పించి తండావాసుల నీటి సమస్యను తీర్చడం జరిగింది. ముదిరాజ్ అంజన్న మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నేను గెలిచిన,ఓడిన రాజకీయ పార్టీలకు అతీతంగా లచ్చిరెడ్డి గూడెం, శివయ్య గూడెం తండాలకు అనునిత్యం సేవ చేస్తానని గ్రామస్తుల తాండవాసుల సమక్షంలో తెలిపారు. శివయ్య గూడెం తండా వాసులు, యువకులు నీటి సమస్యను తీర్చినందుకు అంజన్న ముదిరాజ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సదా మీ సేవలో ముదిరాజ్ అంజన్న.

# అమ్రాబాద్‌లో బీసీ బంద్ విజయవంతం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండల కేంద్రంలో బీసీ బంద్‌ను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. బీసీల హక్కుల సాధన కోసం చేపట్టిన ఈ బంద్‌కు స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు విశేషంగా మద్దతు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలనే డిమాండ్‌తో బంద్ విజయవంతం కావడం ప్రజల ఆవేదనకు నిదర్శనమని తెలిపారు. బీసీ హక్కుల సాధన కోసం భవిష్యత్తులో కూడా ఉద్యమాలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి నాగరాజు, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నోముల శంకర్ గౌడ్, పగిడి పాల అనిల్, జబ్బు కృష్ణ యాదవ్, నోముల పరమేష్ గౌడ్, కంచర్ల అజయ్, ఉప్పల పరమేష్, నోముల లక్ష్మీనారాయణ గౌడ్, నోముల రమేష్, ఎలిజాల అభిరామ్, నోముల నితీష్ గౌడ్, వడ్నాల మల్లేష్, రాసమేల సాయి, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిడమనూరు మండలంలో మూడవ నంబర్ కాల్వ నుండి వేంపాడ్ వరకు రోడ్డుకి అడ్డంగా పెరిగిన చెట్లు..



ఇబ్బంది పడుతున్న వాహనదారులు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:18 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని 3 వ నెంబర్ కాల్వ నుండి వేంపాడ్ స్టేజి సమీపంలో గల మిర్యాలగూడ టూ దేవరకొండ హైవే రోడ్ కు కంప చెట్లు పెరుగుతూ వస్తున్నాయి.వీటి వలన ప్రజలకు రాత్రి సమయంలో ఇబ్బంది కలుగుతోంది. వర్షాలకు చెట్లు కూలి రోడ్ మీద పడి ఆనుకోని అలానే ఉంటున్నాయి కానీ అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు.వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే రోడ్డుకి ఇరువైపుల ఉన్న కంప చెట్లను తొలగియ్యాలని వాహనదారులు కోరుతున్నారు



# తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన టిడిపి

చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయానికి అఖిలపక్ష బీసీల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బంద్ పిలుపు మేరకు పూర్తి మద్దతు ప్రకటించి చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో బందును విజయవంతం చేయడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ బీసీల జనాభా ప్రకారంగా 42% స్థానిక సంస్థల్లో ఎన్నికలలో పాల్గొనుటకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరనైనది ఈ రిజర్వేషన్ ఆధారంగానే ఎన్నికల్లోకి వెళ్లాలని బీసీల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం అభినందనీయం ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారగొని అశోక్ గౌడ్ పట్టణ టిడిపి అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ సీనియర్ నాయకుడు యాట వెంకటేష్ ముదిరాజ్ మండల కార్యనిర్వా కార్యదర్శి తడక కోటేశ్వర్ పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గోష్క పాండు పట్టణ ప్రధాన కార్యదర్శి చిలువేరు రాజు మండల కార్యవర్గ సభ్యులు చెరుకు అశోక్ గౌడ్ పట్టణ యువత అధ్యక్షులు బోదుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థ 42% రిజర్వేషన్లు కల్పించవలసిందే.. పల్నాటి నరేష్ నేత

బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక వ్యవస్థాపకులు పల్నాటి నరేష్ నేత బీసీల నోటి కాడ బువ్వను.. లాగేసారు.. గొల్లూరి శ్రీశైలం (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాఠశాలలు, షాపులు బంద్ చేయటం జరిగింది. అలాగే అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించాం.ఈ సందర్బంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తక్షణమే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ చేసారు, బీసీ ల నోటికాడ బువ్వను లాక్కొవద్దని, 70 సంవత్సరాలనుండి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని విమర్శించారుఈ కార్యక్రమంబీసీ ఎస్సీ ఎస్టీ లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పల్నాటి నరేష్ నేత, మాజీ వార్డ్ సభ్యులు గోల్లూరి శ్రీశైలం, మాజీ వార్డ్ సభ్యులు పల్నాటి అశోక్, యాదవ సంఘం అధ్యక్షులు పసుపుల పాండు, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కొమ్ము అనిల్, బీసీ నాయకులు పల్నాటి తిరుమలేష్,వెంకటేష్ యాదవ, సాయికిరణ్ యాదవ్, కుమార్ యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు ఘనపురం మల్లేష్, మాజీ వార్డ్ సభ్యులు గాజుల పల్లి నర్సింహా, రజక సంఘం నాయకులు చాకలి సిద్దులు,జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ పాల్గొన్నారు



# నేటి బీసీ బంద్ కు చౌటుప్పల్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీమద్దతు

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా శనివారం రోజు బి సీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ టిఆర్పి పార్టీ పూర్తి స్థాయి మద్దతు ప్రకటించింది.నేటి బంద్ లో పాల్గొన్న గట్టు మొగలయ్య మాట్లాడుతూ మా టిఆర్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మున్సిపాలిటీ మరియు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను, కార్యాలయాలను, శాంతియుతంగా , వ్రాతపూర్వకంగా వినతి పత్రాలు ఇచ్చి, పార్టీ శ్రేణులు బీసీ సంఘాలతో కలిసి బంద్ చేయడం జరిగింది బీసీ లకు 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల విషయంలో మా పార్టీ పరంగా పూర్తి మద్దతిస్తుంది అని, బీసీ ఇతర ప్రజా సంఘాల సహకారం , పోరాటం తెలంగాణ ఉద్యమ%శీ%లో కీలక పాత్ర అని వారి అభ్యున్నతికి వారితో కలిసి నడుస్తుందని , 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బి సి సంఘాలు చేసే ఉద్యమానికి, రాష్ట్రంలో స్థాపించిన ఏకైక బీసీ పార్టీ నేత తీన్మార్ మల్లన్న బీసీలను చైతన్య పరచడంలో ముందంజలో ఉంటూ, పార్టీగా బి సీ లుగా మా మద్దతు ఉంటుందని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్ , బీసీ నాయకులు బండి శ్రీనివాస్, కానుగు శేఖర్, ముటుకులోజు సాయి నిఖిల్, జగన్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ సిపిఎం న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మోసం చేసింది అటు కేంద్ర ప్రభుత్వ ఇటు రాష్ట్ర ప్రభుత్వంబి.సిలనుఆడుకొంటున్నారు.కోర్టులో 42 శాతంనిలబడదని తెలసికూడ అడవుడిగా జి.ఓ తీసుకొచ్చింది.కాంగ్రెసు ప్రభుత్వం బిసిలకు మోసం పై చర్ల బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరియు భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల అనుసారం బి.సి సంఘుల రాష్ట్ర బంధు పిలుపు మేరకు 42 శాతం అమలు చేయాలని మద్దతుగా తెలంగాణ రాష్ట్ర బందులో భాగంగా చర్ల బి.ఆర్.ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో బిసి సంఘుల నాయకులు యాదవలు రజికులు నాయిబ్రహ్మన నాయకులు వామపక్షాలు సిపిఎం నాయకులు మచ్చ రామారావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్ నాయకులతో కలసి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీ.సీ సంఘాల నాయకులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వామపక్షాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బంధు ను విజయవంతం చేసారు.

# కృత్రిమ కాళ్లు ఉచిత పంపిణీ శిబిరం



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) లయన్స్ ఇంటర్నేషనల్ మరియు తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26న హయత్ నగర్ లో ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ కొరకు స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించ ఉన్నారని లయన్స్ జోన్ చైర్ పర్సన్ పోలోజు శ్రీనివాసాచారి తెలిపారు. కృత్రిమ కాళ్లు అవసరమైన వారు ఈ శిబిరంలో పాల్గొనాలని ఆయన కోరారు. కృత్రిమ కాళ్లు అవసరమైన వారు ప్రోగ్రాం అండ్ డిస్టిక్ కో ఆర్డినేటర్ లయన్ రవీందర్రావు బాచుపల్లి, ఫోన్: 9848344767, గ్రేటర్ క్లబ్ అధ్యక్షుడు లయన్ లింగయ్య పూస, ఫోన్: 9848299554, ప్రోగ్రాం సంయుక్త కోఆర్డినేటర్ లయన్ పరమేష్, ఫోన్: 9866549227 లను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని, ముందుగా పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శ్రీనివాసాచారి కోరారు.

# బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి




చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) బీసీ లకు చట్ట సభల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని కోరుతు శనివారం రోజు బీసీ జీ ఏ సి ఆధ్వర్యంలో బీసీ బందుకు మద్దతు తెలపడం జరిగింది.చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామం లో బిసి బంద్ కు మద్దతుకు స్కూల్ లను బంద్ చేయించిన బిసి నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు సిలివేరు రమేష్,తెలంగాణ ఉద్యమ కారులు జనిగల శ్రీశైలం,మైనారిటీ నాయకులు హజ్రత్ బిజెపి నాయకులు పందుల శరత్,పులిగిల్ల శ్రీనివాస చారి, లక్ష్మణ్ చారి,సిలివేరు మహేష్,గట్టు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కొండూరు లో బీసీ బంద్ కు సీపీఎం మద్దతు



చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిసి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చిన్న కొండూరు గ్రామంలో విద్యాసంస్థలు బందు చేసి సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శాసన మండలెల్లో బీసీ బిల్లు ఆమోదం తెలిపి రాష్ట్ర గవర్నర్కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి గారికి బిల్లు పంపించిన బిజెపి ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయలేక బిల్లును ఆమోదం తెలపక బీసీలను అనేక ఇబ్బందులు పెడుతున్నారు వెంటనే బీసీ 45 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ శాఖ కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నాయకులు ఎలక రాజు యాదగిరి చెరుకు రమేష్ చింతల మధుసూదన్ చిమకంఢ్ల రామచంద్రం ఘర్ష బుచ్చయ్య మాంద్రకోటయ్య దీప అంజిరెడ్డి నత్తి శంకరయ్య కొంతం రామకృష్ణారెడ్డి ప్రసాదం కృష్ణ జింకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు పూర్తి మద్దతు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





జగిత్యాల జిల్లా అక్టోబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా %దీజ% బంధు కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, గొల్లపల్లి మండల కేంద్రంలోని %దీజ% సంఘాల ఆధ్వర్యంలో 42% రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పాల్గొని, బీసీ సంఘాలకు పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం బీసీ వర్గాల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తుందని, 42% రిజర్వేషన్ సాధన దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నరు.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న శ్రీరాములు అందెల

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకులు చిత్రం శ్రీనివాస్ ఈరోజు కర్మన్ ఘాట్ లోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పదునెట్టాంబడి మహా పడిపూజను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అయ్యప్ప స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రం శ్రీనివాస్ శ్రీరాములు ని ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ హిందూ ధర్మంలో భాగంగా వ్యక్తి నడవడిక మానవ జీవన విధానం భక్తి మార్గంలో నడవడానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందన్నారు. అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న నాటి నుండి కఠినమైన నియమ నిష్టలతో దైవ ఆరాధనలో ఎలాగైతే ఉంటారో...దీక్ష అనంతరం కూడా హిందూ ధర్మ రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణా రెడ్డి, తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, గురు స్వామి పాలుబాయ్ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు కుంటి భాస్కర్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ విష్ణుపురి కాలనీ రోడ్డు నెంబర్ 23 లో నూతనంగా ఏర్పాటు చేసిన శాశ్వత ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంనకు యజమాని వెంకటేష్ ఆహ్వానం మేరకు, ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి. ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి గారు ముఖ్య అతిథిగా హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడం చాలా సంతోషకరం. ఆధార్ కార్డు ఇప్పుడు ప్రతి పౌరుడికి అత్యవసరమైన పత్రం. ప్రజలందరూ ఈ ఆధార్ నమోదు కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇంకాఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అమర్నాథ్, సోమలింగం, సత్యనారాయణ, యజమాని వెంకటేష్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# న్యాయ శిబిరం సేవలను ఉపయోగించుకోండి

చౌటుప్పల్ : (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ రాజస్వ మండలాదికారి కార్యాలయంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ లీగల్ సర్వీసెస్ క్లినిక్ యాదాద్రి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జ్ మహతి వైష్ణవి ప్రారంభించినారు. ఇట్టి సేవా శిబిరంలొ ప్యానల్ న్యాయవాది శ్రీనివాస్ గౌడ్ ని,ప్యానల్ లీగల్ వాలంటర్ ఎండి గౌస్ ని నియమించడం జరిగింది. ఇట్టి న్యాయ శిబిరం ద్వార చౌటుప్పల్ డివిజన్ కు సంబందించిన ఐదు మండలాలలోని వయో వృద్దులు వారి పోషణ నిమిత్తం పైన తెలిపిన న్యాయ శిబిరం యొక్క సేవలను వినియోగించుకోవలసిందిగా న్యాయమూర్తి మహతి వైష్ణవి తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రాజస్వ మండలాదికారి కార్యాలయం డివిజన్ పరిపాలన అధికారి డి శ్రీనివాస్ కుమార్,మండల రెవిన్యూ అధికారి వీరాభాయి, ఆర్ఐ లు బాణాల రామ్ రెడ్డి,సుధాకర్ రావు,చౌటుప్పల్ మండల కాన్సొలషన్ ఆఫీసర్ సత్తిరెడ్డి మరియు ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ సక్సెస్: కిచ్చెన్న

ఢిల్లీకి వెన్నులో వణుకు పుట్టించాలి: కేఎల్ఆర్తెలంగాణ అభివృద్ధి, 42శాతం రిజర్వేషన్లకు బీజేపీ అడ్డు తుక్కుగూడ మహనీయులకు లక్ష్మారెడ్డి నివాళి (దద్దరిల్లిన తుక్కుగూడ చౌరస్తా) (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన బీసీ సంఘాల ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు సక్సెస్ అయ్యాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుక్కుగూడ చౌరస్తాలో చాకలి ఐలమ్మ సహా మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు రాజ్యాధికారం కల్పించేందుకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే... కేంద్ర బీజేపీ నాయకత్వం కుట్రలు చేస్తూ అడ్డుకుంటుందని ఆరోపించారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పాత్ర అనన్య సాధ్యమైనదని కిచ్చెన్నగారు గుర్తు చేశారు. అదే తరహాలో బీసీ రిజర్వేషన్లు సాధించేందుకు సకల జనులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అభివృద్ధికి, బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఇక్కడ ఓ మాట- ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ... కుట్రలకు పాల్పడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు.అంబేద్కర్ , జ్యోతిరావు పూలే , చాకలి ఐలమ్మ కొండా లక్ష్మణ్ బాపూజీ



స్ఫూర్తితో రాజ్యాంగ బద్ధంగా బీసీలకు రాజ్యాధికారం కల్పిస్తామని కాంగ్రెస్ నేత కేఎల్ఆర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు, మహిళా నాయకురాళ్లు సహా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మెగా రక్తదానశిబిరం ఘనవిజయం సమాజ దాతృత్వానికి నిదర్శనం

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్.2025: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మదన్ మోహన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రక్తదానంలో పాల్గొంటే, అత్యవసర పరిస్థితుల్లో ఎన్నో ప్రాణాలను కాపాడగలము" అని ప్రజలను రక్తదానాని కి . రక్తదానం ఒక గొప్ప మానవతా కర్తవ్యమేకాక, సమాజంలో సానుభూతి మరియు ఐక్యతకు చిహ్నం. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది యువతను, ప్రజలను స్ఫూర్తిపరుస్తాయి. జిల్లాలో ప్రతి వ్యక్తి రక్తదానం చేయగలిగితే, ఏ ఒక్క రోగి రక్తం కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి. శ్రీపతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ యం. రాజన్న, వైస్ ఛైర్మన్ ఏ. నాగరాజు గౌడ్, జిల్లా కరస్పాండెంట్ డా. పి.వి. నర్సింహా, మత్స్య శాఖ సిబ్బంది, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 40 మంది ఉత్సాహంగా రక్తదానం చేశారు.యెల్లారెడ్డి మండలం భిక్నూర్ గ్రామానికి చెందిన మత్స్యకారులు కూడా పాల్గొనడం విశేషం. జిల్లావ్యాప్తంగా ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన చూపడం వలన రక్త యూనిట్ల సేకరణ గణనీయంగా జరిగింది.జిల్లా మత్స్యకార అధికారి పి. శ్రీపతి , రెడ్ క్రాస్ సొసైటీ తరపున కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరం సామాజిక సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.



# సొంతగూటికి నోముల రామి రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గత ఎన్నికలకు ముందు సిపిఐ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన మండల సహాయ కార్యదర్శి నోముల రామిరెడ్డి శనివారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్, మండల కార్యదర్శి బొల్లోజ్ బొల్లోజు వేణు ఆధ్వర్యంలోతిరిగి సొంత గూటికి సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు సిపిఐ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా నోముల రామిరెడ్డి మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల పార్టీని వీడవలసి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పార్టీలలో వస్తున్న మార్పులకు తాను ఇమడలేక 20 ఏళ్ల కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను మరువలేక తాను తిరిగి తన మాతృ పార్టీకి సిపిఐ లోకి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై పోరాడి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ కాకా వెంకటేశ్వరరావు మడకం ముత్తయ్య అపక తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ బంద్ శాంతియుతంగా ముగిసింది.

డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్. మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు ఈరోజు బీసీ బంధు కార్యక్రమం చేపట్టిన మండల బీసీ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ బిసి లకు అన్యాయాన్ని సహిస్తం, కాని అవమానిస్తే సాహిచం. అగ్రకుల బీసీ ద్రోహుల్లారా ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత హైకోర్టు వెళ్లి స్టే ఇవ్వడమేంటి అని ఇది భారత దేశ చెరిత్రలో బీసీలపై అన్యాయంగా అడ్డుకుంటున్న అగ్రకులాలు తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి బీసీ 42% రిజర్వేషన్ పై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డీల్లి లోని జెంతర్ మంతర్ వద్దా పెద్ద ఎత్తిన రెండుసార్లు దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల బీసీ నాయకులతో కలిసి మహా ధర్నా చేసి బీసీ లకోసం కేంద్ర ప్రభుత్వంతో పోరాడుతు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి రాష్ట్రపతి గారికి నివేదిక సమర్పించి బీసీ 42% ఇస్తూ ఎలక్షన్ నోటిఫికేషన్ చట్టబద్ధంగా ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా ఉన్నారు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ రోజు తెలంగాణ రాష్ట్రం బీసీ జేఏసీ బందుకు పిలుపుకు మేరకు భీమారం మండల ప్రతి బీసీ నాయకులకు వ్యాపారులు బీసీ బందులో పాల్గొని సహకరించి రాస్తారోకో శాంతియుతంగా విజయవంతం చేసిన యాదవ, గౌడ , ముదిరాజ్, సాకలి, కమ్మరి, కుమ్మరి, మంగలి, నేత కాని ఎమ్మార్పీఎస్ లంబాడి ప్రతీ కుల సంఘ నాయకులకు పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రా పెల్లి రాజన్న యాదవ్, ఆవుల సురేష్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగినది



# గండీడ్ మండల కేంద్రంలో తెలంగాణ బిసి బంద్ విజయవంతం

బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం అగదు...అఖిలపక్ష, బిసి జెఎసి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్..గండీడ్ అక్టోబర్ 18 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ గండీడ్ మండలం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం గండీడ్ మండల కేంద్రంలో బిసి జెఎసి, అఖిలపక్ష,బహుజన ప్రజాసంఘాల అధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వాణిజ్య,వ్యాపార సంస్థలు, ప్రైవేట్ విద్యాలయాలు బంద్ చేయడం జరిగింది.అనంతరం వివిధ నాయకులు మాట్లాడుతూ బిసి లకు 42% రిజర్వేషన్లను సాధించుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని తెలంగాణ బంద్బిసిల హక్కు 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలన్నారు, బిసి లను నిర్లక్ష్యం చేయడం సమాజానికి అన్యాయం,రాజకీయ,విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని,ఈ ఉద్యమం బీసీల న్యాయహక్కుల కోసం,ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అన్ని వర్గాలు, అన్ని కులాలు, అన్ని రాజకీయ శక్తులు కలసి బీసీల సాధనలో భాగస్వాములై కలిసికట్టుగా బిసిల రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో. అని పార్టీల మండల అధ్యక్షులు మరియు వివిధనాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా వైద్య నారాయణ జయంతి

ప్రజా గొంతుక (పాపన్నపేట అక్టోబర్ 18)ధన్వంతరి వైద్య నారాయణ జయంతి వేడుకలను పాపన్నపేట మండలం కొడుపాక గ్రామ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైద్య నారాయణుడు పురాతన కాలంలోనే వైద్య సేవలు అందించారని సంఘం నాయకులు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సంఘ సభ్యులు భిక్షపతి, బలరాం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 19 అక్టోబర్ 2025




## ఎస్ హెచ్ ఓ. (ఎస్సై)ని సన్మానించిన రామారెడ్డి ఆటో యూనియన్

రామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.రామారెడ్డి ఎస్ఐగా(ఎస్. హెచ్. ఓ.)గా నియమితులైన పి రాజశేఖర్ ను రామారెడ్డి ఆటో యూనియన్ శనివారం రోజున సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ .శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## నూతన గద్వాల స్పెషల్ బ్రాంచ్ సీఐ రవి సార్ ని కలిసిన



-బీచుపల్లి పురోహితులు అనిల్ శర్మ -కేటి దొడ్డి మండలం బిజేవైఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్ -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా గొంతుక )జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా వచ్చిన స్పెషల్ బ్రాంచ్ సిఐ రవి సార్ ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీచుపల్లి పుష్కర ఘాట్ క్షేత్రం పురోహితులు అనిల్ శర్మ మరియు కేటి దొడ్డి మండలం బిజేవైఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్లు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## భక్తులతో నిండిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, నివేదన అనంతరం మల్దకల్ యూనియన్ బ్యాంక్ దగ్గర బయోమెట్రిక్స్ ఏర్పాటు చేసుకుని పేమెంట్స్ చేస్తున్న మల్దకల్ నర్సింహులు, పెదొడ్డి నరసింహులు, తాటికుంట నరసింహులు అనే భక్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయగా ఈవో సత్య చంద్రారెడ్డి, పట్వారి అరవిందరావు, చంద్రశేఖ ర్ రావు మరియు యూనియన్ బ్యాంకు సిబ్బంది అర్చకులు రవిఆచారి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.




## అఖిలపక్ష బహుజన సంఘాలు ఆధ్వర్యంలో బీసీల 42% రిజర్వేషన్ కై సంపూర్ణ మద్దతు

– జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్షం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (ప్రజా గొంతుక) రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం తెలంగాణ బంద్ తలపెట్టింది. ఈ బంద్‌కు రాష్ట్రంలో ని అన్ని రాజకీయ పార్టీలతోపాటు పలు ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. ఈ నేపథ్యంలో జేఏసీ పిలుపుమేరకు గద్వాల జిల్లాలో అన్ని రాజకీయపార్టీలు బంద్ కు సహకరించాలని కోరుతూ శుక్రవారం రోజు ర్యాలీ నిర్వహించాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం గద్వాల ఆర్టీసి డిపో ముందు బీసీ జేఏసీ ఆందోళన చేపట్టింది. బీసీ బంద్ నేపథ్యం లో పోలీసులు బారీ బందోబస్తు చేపట్టా రు. బంద్ నేపథ్యంలో డిఫోలకే బస్సులు పరిమితం కావడంతో రవాణా స్తంబించి పోయింది.

# దుమ్ముగూడెం మండలం లో బీసీ బంద్ విజయవంతం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై హైకోర్టు తీర్పుకు నిరసన గా శనివారం దుమ్ముగూడెం మండలంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం విజయవంతమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండల తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ముట్టడించారు . ఈ యొక్క కార్యక్రమును ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు( అబ్బులు) మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించాలని బిల్లు ప్రవేశపెట్టిగా అసెంబ్లీలో అన్ని పార్టీలు ఆమోదించగా బీసీ బిల్ ను గవర్నర్,రాష్ట్రపతికి పంపగా 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం బిల్లును ఆమోదించకుండా అడ్డుపడుతుంది అని అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే వరకు బీసీ సంఘాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. అనంతరం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న విషయంలో బిజెపి పార్టీ ద్వంద్వ వైఖరి అనుసరిస్తుందని రాష్ట్రంలో బీసీ బందుకు బిజెపి మద్దతిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుంది ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణ మూర్తి ( సత్యాలు), మాజీ సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు( శివాజీ), సేవాదళ్ డివిజన్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తుల శోభన్ బాబు, గడ్డం బాలాజీ, కోడి చంటి, మోత్కూరి శ్రీకాంత్, పొడియం సుబ్బారావు, జెట్టి రామకృష్ణ, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, కోర్స సీతారాములు, బర్ల నాగేశ్వరావు, పిట్టా పూర్ణయ్య, సిపిఐ నాయకులు నోముల రామిరెడ్డి, చప్పిడి రామచంద్రరావు, సాధనపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల రిజర్వేషన్ బిల్లు కై శాంతియుత బందు

బీసీల రిజర్వేషన్ బిల్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి -జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ ఇంచార్జ్ ఇంగిలే రామారావు, బీసీ సంఘాల జేఏసీ నేతలుప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజు ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుత బందు చేపట్టడం జరిగింది. ఈ బందులో బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ, సీపీఐ పార్టీ, ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ది కుమార్, ఇంగ్లే రామారావు, అన్నం ప్రవీణ్, గుండ్ల గణపతి, తిరుమల మాట్లాడుతూ 42% శాతం బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జనాభాలో సగ భాగానికి పైగా ఉన్న బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. 56% శాతం ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే కొన్ని వర్గాలు ఎందుకు అడ్డుకుంటున్నాయని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి, కుల గణన ప్రక్రియ పూర్తి చేసి, శాసన సభలో బిల్లు ఆమోదం పొంది గవర్నర్ పంపిందని, గవర్నర్ కేంద్రానికి పంపడం జరిగిందని పంపి 3 నెలలు గడుస్తున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు.విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించకపోతే బీసీలు అత్యంత వెనుకబాటుకు గురవుతున్నారని, కనీస ప్రాతినిధ్యం లేక బీసీలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు.మీమేంతో మాకంతా, రిజర్వేషన్లు బీసీల న్యాయమైన హక్కు, 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల ఎవరి హక్కులు కాలరాయట్లేదని, ఈ రిజర్వేషన్లు ఎవరికి వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కొంత మంది రెడ్డి మిత్రులు కావాలని రిజర్వేషన్లు అడ్డుకుంటూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు.బీజేపీ ప్రభుత్వం గల్లీలో ఓ మాట ఢిల్లీలో ఓ మాట మాట్లాడుతూ బీసీల రిజర్వేన్ల అంశాన్ని నిర్లక్ష్యం చేస్తోందని, బీసీ సమాజాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని అన్నారు. పార్లమెంటులో వెంటనే చట్టం చేసి, 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమ కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు బీసీ నాయకులు మోత్కూరి శ్రీనివాస్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, మాదారపు రత్నాకర్, రావుల రాజబాబు, కనుమల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.






## మానవత్వం చాటుకున్న చంచల్ గూడ జైల్ సూపరిండెంట్..

ఆడబిడ్డ పెళ్లికి పుస్తె మట్టెలు బట్టలు అందజేత ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజుజమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన నిరుపేద ఆడబిడ్డ పెండ్లికి పుస్తే మట్టెలు బట్టలు అందించి తన మానవత్వాన్ని చాటుకున్న చంచల్ కూడా జైల్ సూపరిండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్ ఐపీఎస్. కొత్తపల్లిలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఒక ఆడబిడ్డ వివాహం ఈనెల 30వ తేదీన జరగనుండగా ఆ విషయం తెలుసుకున్న చంచల్గూడా జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్ ఆ అమ్మాయికి తన వంతు కానుకగా సుమారు 25 వేల రూపాయల విలువ చేసే పుస్తె మట్టెల తోపాటు ఒక పట్టు చీరను కానుకగా పంపారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ యువత వివాహానికి అండగా నిలిచిన శివకుమార్ గౌడ్ ఐపీఎస్ కు కృతజ్ఞతలు తెలిపి న స్థానిక బిజెపి నాయకులు సట్ల సునీల్ కుమార్ గౌడ్ గట్టు రాకేష్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఏఊరి శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.




## గొందిగూడెం ఆశ్రమ పాఠశాల డైలీవేజ్ కార్మికుల ఆందోళనకు ఆదివాసీ సంఘం మద్దతు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం లో నీ గొందిగూడెం శనివారం ప్రజా గొంతుక న్యూస్/18 కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ పాయం నరసింహారావు డిమాండ్ అశ్వాపురం మండలం గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న డైలీవేజ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. వేతనాల పెంపు, స్థిరీకరణ వంటి న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేస్తున్న ఈ కార్మికులను శనివారం నాడు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి పాయం నరసింహారావు సందర్శించారు. సమ్మె ప్రదేశంలో కార్మికులతో మాట్లాడిన పాయం నరసింహారావు, వారి సమస్యలు సమంజసమైనవని పేర్కొన్నారు. డైలీవేజ్ వర్కర్ల కష్టాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ విషయంలో జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలలో నిబద్ధతతో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లకు ప్రభుత్వం న్యాయం చేయాలి. ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ భారం మోస్తున్న ఈ కార్మికుల సమస్యలను వాయిదా వేయకూడదు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అలాగే, ఈ పోరాటాన్ని క్రమశిక్షణతో కొనసాగిస్తూ, న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి తగ్గరాదని కార్మికులకు పాయం నరసింహారావు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైలీవేజ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిజెపి ద్వంద వైఖరిని ఖండించాలి.. సీపీఎం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్:అక్టోబర్:18 బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు. శనివారం నిడమనూర్ లో బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర బందులో భాగంగా సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొని అనంతరం నిడమనూరులో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. జనాభాలో సగభాగంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయమైనదని రాష్ట్ర ప్రభుత్వం 9వ జీవో తెచ్చి అమలకు గవర్నర్ వద్దకు పంపిన బిజెపి ప్రభుత్వం నాయకులు అడ్డుకుంటున్నారని అన్నారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బందుకు పిలుపు ఇచ్చిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా గత్యంతరం లేక రాజకీయంగా పుట్టగతులు ఉండవనే కారణంతో బిజెపి నాయకులు కూడా బంద్ కు మద్దతు తెలపడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకపక్క పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలుపరచాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా అమలు కాకుండా గవర్నర్ ద్వారా బిల్లును,జీవో ను అడ్డుకొని బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ అవలంబిస్తుందని,అన్నారు. బీసీల పట్ల 42 శాతం రిజర్వేషన్ అమలుపట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలుపరచాలని లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు న్యాయమైనదని దీనికి ప్రజాస్వామ్యవాదులు సామాజిక శక్తులు, బిజీ సంఘాలు కలిసొచ్చే శక్తులతో కలుపుకొని బలమైన ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య, మల్లీ కంటి చంద్రశేఖర్, ఆకారపు నరేష్, కొంచెం శేఖర్, వింజమూరు శివ, వెంపటి మహేష్, శ్రీను, క్రాంతి, ఇంజమూరి పుల్లయ్య, కోటేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్తులే స్వయంగా గుంతలు పూడ్చారు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ. పినపాక మండలం శనివారం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/18. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్డుకు గుంతలు పడి



ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపాల్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు స్పందించి ఆ గుంతలో కాంక్రీట్ పోశారు. ఈ సందర్భంగా వారిని పలువు అభినందించారు. గతంలో ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగేవని అధికారులు స్పందించక పోయిన స్వచ్ఛందంగా వారు స్పందించడం పై అభినందనలు తెలిపారు. ఈ బయ్యారం, భూపాలపట్నం గ్రామపంచాయతీ కార్మికులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని గుంతలు పూడ్చారు.

# నర్సాపూర్ లో బీసీ బంద్ విజయవంతం..

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్18//బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు



చేయాలని బీసీ జే ఏ సి ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ నర్సాపూర్ లో విజయవంతం అయింది.బంద్ లో కాంగ్రెస్,బి ఆర్ ఎస్,టి ఆర్ పీ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బంద్ ను విజయవంతం చేశారు.పట్టణంలోని వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు, వైన్స్ షాపులు, కల్లు దుకాణాలు పెట్రోలు బంకులు ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించాయి. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కు చేరుకొని నిరసన కారులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,బి ఆర్ ఎస్ నాయకులు అశోక్ గౌడ్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలు కోసం పార్టీల కతీతంగా పోరాడి రిజర్వేషన్లు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకుల తో పాటు కాంగ్రెస్, బి ఆర్ ఎస్,టి ఆర్ పీ పార్టీల నేతలు పాల్గొన్నారు

# కోరపల్లిలో బీసీ బంధు ప్రశాంతం




ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి / రాజు జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై పార్లమెంట్లో చట్టం చేయాలని కాంగ్రెస్. బి ఆర్ స్ బిజెపి వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం కోరపల్లిలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేశారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలను బందుకు మద్దతు ఇవ్వాల్సిందిగా ప్రధానోపాధ్యాయుల్ని కోరారు. అన్ని పార్టీల నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక రాజకీయ సాంఘిక అసమానతల కారణంగా రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు. ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగింది ఉద్యోగులలో విద్యలో రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది ఇది సామాజిక న్యాయ కోణంలో కొంత ఉపయోగం జరిగింది అయితే దీంతోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగదు అయితే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనుకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలి దానికి న్యాయ జనాభా ప్రతిపాదికను వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి ఉద్యోగాలు విద్యా రాజకీయ పదవులు రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలగాలి 42 శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను క్రియాశీలకంగా బలపరుస్తున్నారు. బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గేరవేన శ్రీనివాస్ యాదవ్ చంద్రమౌళి పుల్లూరి కుమార్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పింగిలి శ్రీనివాస్ బిజెపి నాయకులు గిరవేనా ఐలయ్య యాదవ్ కన్నవేన సమ్మయ్య గుడ్ల రాజు బండారి శ్రీనివాస్ రాజమౌళి తదితర నాయకులు పాల్గొన్నారు

# శ్రీ స్వయంభుశ్రీకృష్ణస్వామిదేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం



-జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 ( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామం లోని శ్రీ స్వయంభు శ్రీ కృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి శనివారం అమావాస్య రోజున ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు అలాగే సుదర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈవో పురేం దర్ ఆధ్వర్యంలో భక్తుల నుండి ఇచ్చిన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరియు అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావించి భక్తుల కు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నేడు అన్నదాత: బోయ లక్ష్మన్న తండ్రి చిన్న రంగన్న వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ఇచ్చిన ముక్కు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో అర్చకు లు కృష్ణయ్య పాండురంగ స్వామి అన్నదాన కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.



# ప్రకృతిపై కవిత

-అంశం : ప్రకృతి అందాలు

ప్రకృతి అందాలు మానవాళికి - ఆనందా కెరటాలు.!!
ప్రకృతి అందాలు మానవళి జీవరాశులకు కల్లా కపటం లేని ఆనంతం.
ఈ విశ్వంలో ప్రకృతి అందాలు గాలి వీణ రాగాలై వీస్తుంది.!!
ఆకాశ మబ్బుల నుండి చినుకు జల్లులు నాట్యం చేస్తూ ధారలుగా పడుతున్నది.!!
తూర్పు దిక్కున ఉదయించే సూర్యుని కిరణాలు ఈ కిరణాలే ప్రకృతికి కరెంట్ అయి వెలుగొందెను.!!
ఆకాశంలో చందమామ చల్లగా.. పున్నమి నాడు ప్రకృతిలో మానవళి జీవరాశులకు అమ్మ కుంకుమ బొట్టు లాగా ఆకాశంలో నడుస్తూ చిన్న చిన్నారులకు కనిపించను.!!
ఈ ప్రకృతి అందాలు ఆనంద బాష్పాలు ఏరులై ధారలై పారుతుంటే ... అంతు చిక్కకడం లేదు కవికి వర్ణించడం .!!

కవిత రచన:బంట్రోతు రామాంజనేయులు ఎంఏ, ఎంఏ, బి.ఎడ్-సద్దలోనిపల్లి గ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాల జిల్లా.

# గుడిలో జరిగిన దొంగతనం కేసును చేదించిన పోలీసులు

మంచిర్యాల జిల్లా భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:




భీమారం గ్రామం లోని లక్ష్మీ దేవర ఆలయం లో గుర్తు తెలియని వ్యక్తులు గుడి తలుపు తాళం పగులగొట్టి 2తులాల బంగారం మరియు 2 కిలోల వెండి ఆభరణాలు దొంగలించుకొని వెళ్ళారని గుడి నిర్వకుడు అయిన అన్నవేన సారయ్య గారు ఇచిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, ఇట్టి కేసు లో ఇద్ధరు నింధుతులని పట్టుకుని వారి వద్ద నుంచి ఒక బంగారు ముక్కుపుడక 10 గ్రా, వెండి గొలుసులు-2 (29) గ్రా, వెండి ఆబరణాలను కరిగించిన ముద్ద (1.9 %ఎస్త్రం%) మరియు ఒక కవరులో గల చిల్లర పైసలను మరియు నోట్లను మొత్తం నగధు 3610/- వారి వద్ధ నుండి స్వాదినపరుచుకోవడం జరిగింధీ. నిధితులు ఇద్ధరు అలవాటు పడిన నేరస్తులు. జల్సాలకు అలవాటు పడి చోరీ లకి పాల్పడినట్లు తెలిపినరు. వీరి పైన పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయి వున్నాయి. సీసీ కెమెరా ల ఆధారం గా అట్టి నిందితులను గుర్తించి పట్టుకుని దొంగ సొత్తుని రీకవరి చేసి అనంతరం వారిని జుడీష్యల్ రిమాండ్ కి పంపడం జరిగింది దొంగతనానికి పాల్పడిన వ్యక్తులు సిరికొండ లక్ష్మణ్ గోదావరిఖని పెద్దపల్లి జిల్లా, కాకట్ల కేశవరెడ్డి చంద్రపూర్ జిల్లా మహారాష్ట్ర వాసిగా గుర్తించారు. ఇట్టి కేసు లో చాకచక్యం గా వ్యవహరించిన శ్వేత,ఎస్ ఐ భీమారం సంతోష్, ఎస్ ఐ శ్రీరాంపూర్ , హెచ్ సి మల్లయ్య , పీసీ లు కిరణ్ , నసీర్ లను శ్రీరాంపూర్ సీఐ వెనుచందర్ గారు అభినందించారు. ఇట్టి కేసు ను తక్కువ సమయం లో ఛేదించిన పోలీస్ సిబ్బంధి కి ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపినరు.

# నీతికి నిలువెత్తు నిదర్శనంమనసున్న మారాజు ముదిరాజ్ అంజన్న.



గ్రామ ప్రజల కష్ట సుఖాలను తన కష్టాలుగా భావిస్తున్న అంజన్న. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం, లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సాధారణ కుటుంబం నుండి, అంచలంచలుగా ఎదుగుతూ, కష్టం విలువ తెలిసిన నాయకుడిగా, లచ్చిరెడ్డిగూడెం శివాయ గూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ ప్రజల కష్టసుఖాలను తన కష్టాలుగా భావించి, ప్రజలు, కష్టాల్లో ఉన్నారంటే, ఆపద ఉందంటే, నీటి సమస్యను తీర్చడంలో, గ్రామ సమస్యలను తీర్చడంలో ముందు ఉంటూ పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో, అనేక సేవా కార్యక్రమాలను తన సొంత నిధుల నుండి ఖర్చు చేసి, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముదిరాజ్ అంజన్న, ఎల్లప్పుడు ప్రజాసేవలో ఉంటానని ముదిరాజ్ అంజన్న పత్రిక ప్రకటనలో తెలిపారు. వందల్లో ఒకటిగా, కులమత బేధాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాడు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం19అక్టోబర్2025

# బీసీ బంద్ .. ప్రశాంతం



పాపన్నపేట, అక్టోబర్ 18 (ప్రజాగొంతుక) బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ శనివారం ప్రశాంతంగా జరిగింది. పాపన్నపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అఖిలపక్ష నాయకులు విద్యాసంస్థలు,వాణిజ్య వ్యాపార సంస్థలను బంద్ చేయించారు. అనంతరం పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కు వినతిపత్రం అందజేశారు. అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ..బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా ప్రతిపదికన రిజర్వేషన్లు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా అఖిల పక్ష నాయకులు శ్రీకాంతప్ప,వెంకట్ రాములు,గురుమూర్తి గౌడ్,ముశెట్టి కిష్టయ్య, కుర్తివాడ కిరణ్,గణేష్ ముదిరాజ్,వెంకట్, పోతేదార్ మల్లన్న,గౌస్ పాషా, బికొండ రాములు,ఆకుల శ్రీనివాస్,దుర్గయ్య పోతేదార్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ప్రశాంతంగా బీసీల బంద్..




బీసీల బంద్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాలు..ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అఖిలపక్ష పార్టీలు బీసీ బందుకు మద్దతు తెలిపి బంధు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నుండి మధిర ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సులు నిలిపివేశారు. ఆర్టీసీ డిపో ముందు అఖిలపక్ష పార్టీలు ధర్నా నిర్వహించారు. మధిర ప్రధాన వీధులలో వర్తక వాణిజ్య వ్యాపారాలను మూసివేశారు వ్యాపారస్తులు కూడా బీసీ బందుకు సహకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టిడిపి,సిపిఎం, సిపిఐ, బిజెపి పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్ మాల మహానాడు ఇతర కుల సంఘాలు మద్దతు తెలిపి బందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలోబెజవాడ రవిబాబు సిపిఐ, శీలం నాగేశ్వరరావు, రామ నర్సయ్య సిపిఎం, టిడిపి నాయకులు నాగలవంచ శ్రీను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్, టౌన్ అధ్యక్షుడు రమణ గుప్తా, జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు యార్లగడ్డ నరసింహారావు యర్రగుంట రమేష్ మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ టౌన్ సెక్రెటరీ దేవిశెట్టి కృష్ణ లంకిమళ్ళ నాగేశ్వరరావు ఆవుల కిరణ్, తలుపుల వెంకటేశ్వర్లు దూదేకుల జానీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ కర్ణాటక రామారావు బీసీ సెల్ చిలువేరు బుచ్చయ్య బిట్రా వద్దండయ్య మైనార్టీ సెల్ షేక్ జహంగీర్ దండిశెట్టి సంపత్ జానీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేకల రాజా పవన్ కళ్యాణ్, పార్శపు ఎనుక, కాంగ్రెస్ నాయకులు సంగయ్య మోదుగు బాబు ఆవుల కృష్ణ చెన్నం స్వామి బాణావతి రమణ నాయక్ వేల్పుల అనంతరామయ్య ఐఎన్టీసీయు అధ్యక్షుడు నూరుద్దీన్ కృష్ణ నాసిం నాగులవంచ శ్రీనివాసరావు టిడిపి, విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర కార్యదర్శి బాణాల శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన భీమారం మండలం పార్టీ శ్రేణులు



మంచిర్యాల జిల్లా భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మండల కేంద్రంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన భీమారం మండల టిఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరోసారి చెన్నూరు ఎమ్మెల్యే గెలిచి ప్రజలకు మరింత సేవా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భీమారం మండల బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లబంద్వి జయవంతం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం : మండలం శనివారం ప్రజా గొంతుక ప్రతినిధి అక్టోబర్ /18 బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం మండలంలో రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు చేపట్టిన బంద్ విజయవంతంగా ముగిసింది. బందుకు సహకరించాలని గత మూడు రోజుల నుండి ఆయా సంఘాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో మండల కేంద్రంతో పాటు మొండికుంట, మిట్ట గూడెం వంటి ప్రధాన గ్రామాలలో నీ వ్యాపార వర్గాల వారు బందుకు సహకరించి స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలను మూసివేశారు. బందుకు పిలుపునివ్వడంతో ఆర్టీసీ బస్సులు సైతం డిపోలోకే పరిమితం అవడంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులకు గురయ్యారు. ఉదయాన్నే కాంగ్రెస్ టీఆర్ఎస్ సీపీఎం సిపిఐ టీజేఎస్ బీజేపీ పార్టీల నాయకులు జండాలను చేత పట్టుకొని రోడ్డుపై నినాదాలు చేసుకుంటూ బీసీలకు 42% ఇచ్చి తీరాలని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. బీసీలకు న్యాయం జరిగే వరకు విడతల వారీగా ఉద్యమాన్ని చేపడతామని పలు పార్టీల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఓరుగంటి బిక్షమయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము పెద్ద రాఘవులు సిపిఐ నాయకులు ఆంతనేని సురేష్ ఆవుల రవి బచ్చు రమణ గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్ బాబు మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ సిపిఐ నాయకులు కమటం వెంకన్న. సిపిఎం నాయకులు గద్దల శ్రీను బద్దం సమ్మిరెడ్డి దండి రాములు ఆయా పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మమే లక్ష్యం ఆలయ పరిరక్షణ పథంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు

సనాతన ధర్మమే లక్ష్యం- ఆలయాల పరిరక్షణ ముఖ్యం- బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు- పలు ఆలయాల సందర్శనప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్19మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి నీ దర్శించుకున్న బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు సనాతన ధర్మాన్ని కాపాడడమే లక్ష్యంగా, ఆలయాల పరిరక్షణ కోసం దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నామని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్ 108 డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ తెలిపారు. శనివారం తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు దేవాలయ ఆగమ పాఠశాల విద్యార్థులచే వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసుకున్నారు పీఠాధిపతుల రాక సందర్భంగా దేవాదాయ ధర్మాదాక శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలోపీఠది పతులు మాట్లాడుతూ ు"సనాతన ధర్మం అంటేనే శాశ్వతమైన విధి. ఇది కాలాతీతమైన సత్యాన్ని ప్రతిబింబిస్తుందిబీ విశ్వం యొక్క ఉనికికి ఇది మూలం" అని పేర్కొన్నారు. విశ్వ మానవ ధర్మ ప్రచారం ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దేవాలయాల్లో ధర్మ పరిరక్షణ కోసం అనేక ధర్మ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏవైనా పురాతన ఆలయాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. గురువులను, తల్లిదండ్రులను గౌరవించి పూజించాలన్నారు. వారికి ఆలయ అర్చకులు, అధికారులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీకాంతా రావు,ఆలయ ప్రధాన అర్చకులు రామ కృష్ణ, రఘు, స్థాన చార్యులు,కపిందర్ స్వామి ఉప ప్రధాన అర్చకులు చిరంజీవులు ఆలయ పర్యవేక్షకులు. సునీల్ కుమార్, చంద్రశేఖర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని.



బీసీ బంద్ ధర్నా రాస్తారోకో ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్18//స్థానిక సంస్థ ఎన్నికల్లో42 శాతం బీసీలకు రిజర్వేషన్ పెంచాలంటూ రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ లోభాగంగా పార్టీలకు అతీతంగా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణంలోని వాణిజ్య వ్యాపార, హోటలను సంపూర్ణంగా బంద్ నిర్వహించారు, ఈ బంద్ కార్యక్రమంలో వివిధ పార్టీల మండల అధ్యక్షులు. మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద పార్టీలకతీతంగా నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు, దీంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ఈ ధర్నాకు మద్దతుగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సంఘీభావం తెలిపారు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నినాదాలు చేశారు.



## మల్యాల మండలంలో బీసీ హక్కుల కోసం బంద్‌కు బిజెపి పూర్తి మద్దతు సామాజిక న్యాయానికి చిహ్నామైన బీసీ జేఏసీ ఉద్యమం

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్19 మల్యాల మండలంలో బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కు బిజెపి పూర్తి మద్దతు ప్రకటించింది.బిసి హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమానికి బిజెపి కార్యకర్తలు మద్దతు పలికారు.ఈరోజు మల్యాల మండల కేంద్రంలో బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.కృష్ణయ్య నాయకత్వంలోని బీసీ జేసి పోరాటం సామాజిక న్యాయానికి ప్రతీక ప్రధాని మోదీ నేతృత్వంలోనీ కేంద్రంలో 27 మంది బీసీ మంత్రులు 1931 తర్వాత మొదటిసారి కులగణన చేపట్టిన కేంద్రం బిజెపి నిజమైన బీసీ అనుకూల పార్టీ కాంగ్రెస్ ఘోర వైఫల్యం: రిజర్వేషన్లపై హైకోర్టులో బీసీల వాదనలు సమర్థించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బీసీలను మోసం చేసిందని బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం అన్నారు.సంపూర్ణంగా బంద్ కు సహకరించిన వ్యాపారులకు స్కూలు యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. కర్బూజ చక్రం గౌడ్.జనగం రాములు. బండారి రాజ్ కుమార్.నీలం రవి.కోటి మల్లేశం. పరశు రాములు. అజయ్. గుండేటి గంగారం. తాటిపాముల ఆంజనేయులు. పాల్గొన్నారు



# ఏఎన్ఎం సుజాత మృతి

వలిగొండ అక్టోబర్ 18 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న పోలేపల్లి సుజాత సబ్ సెంటర్ నాగారంలో విధులు నిర్వహించుకొని తిరిగి వర్కట్ పల్లి ఆసుపత్రికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వలిగొండకు తన స్కూటీపై వస్తున్న క్రమంలో తనతోపాటు తన కుమారుడిని తీసుకొని ఇంటికి వెళుతుండగా ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది తమ కుమారుడికి కాలు విరిగింది వెంటనే అక్కడికి చేరుకున్న వర్కట్పల్లి ప్రజలు సుజాత మృతదేహాన్ని చూసి తమ కుమారుడి ని చూసి ప్రజలు కన్నీరు పెట్టారు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టర్ నిమిత్తం రామన్నపేట ఏరియా హాస్పిటల్ కు తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక.

పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18:మెదక్ జిల్లా. శివంపేట మండల యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ గారి ఆధ్వర్యంలో పిల్లుట్ల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీలో నూతనంగా బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పెద్దపులి రాము,మంగలి శ్రీనివాస్, కమ్మరి మధుసూదన్, వినయ్ గౌడ్, భాను గౌడ్ చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు గ్రామంలో ఉన్నటువంటి ఏ సమస్యనైనా తన సమస్యగా భావించి ప్రతి పనిని చేయించే బొమ్మిడాల శంకరన్న గారిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్ , పిల్లి మధు , యువ నాయకులు పెద్దపులి సతీష్ , గొల్ల స్వామి,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నరసింహులు గౌడ్ , ఉపాధ్యక్షులు రవీందర్, మాస్కురి కన్నయ్య , తదితరులు ఉన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ ప్రజా గొంతుక అక్టోబర్ 18 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి మలకలపల్లి:రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం,స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును,గవర్నర్,రాష్ట్రపతి ఆమోదించని వైఖరిని నిరసిస్తూ,జీవో నెంబర్ 9 ఆర్డినెన్స్ పై హైకోర్టు స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ,రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో జరిగిన బంద్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు పాల్గొని సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభలో లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ.భారతదేశ ఆర్థిక,రాజకీయ,సాంఘిక అసమానతుల కారణంగా 1952 లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు.ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కలిగింది. ఉద్యోగాలలో ఉద్యోగాలలో,విద్యలో,రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది.దానితో సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారు.ఇది సామాజిక న్యాయ కోణంలో కొంత ఉపయోగం జరిగింది.అయితే దీనితోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగదు.అయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనుకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలి.దానికి ఆయా జనాభా ప్రాతిపదికగా వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి ఉ అన్ని ఉపాధి,ఉద్యోగాలు,విద్యా,రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలగాలి.42 శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ,అఖిల భారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రగొర్ల రామారావు,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు నూపా సరోజ,ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పాల్వంచ ఏరియా నాయకుడు ఓరుగంటి శ్రీను,పొడియం పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో బీసీ బంద్ విజయవంతం



మంచిర్యాల జిల్లా భీమారం మండలం ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి : మండల కేంద్రంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం జరుగుతున్న బీసీ బందును విజయవంతం చేశారు అనంతరం బీసీ సంఘల నాయకులు మాట్లాడుతూ . . 5% ఉన్న ఓసిలు 10 శాతం రిజర్వేషన్ పొందుతే అత్యధిక జనాభా ఉన్న 42% తప్పు కాదని తెలిపారు. బీసీల పోరాటం న్యాయబద్ధమని పేర్కొన్నారు.బీజేపీ ద్వంద వైఖరి విడాలి.రాష్ట్రము బీసీ రిజర్వేషన్ లకు మద్దతు ఇస్తూ,కేంద్ర ప్రభుత్వంలో 42% బీసీ రిజర్వేషన్ వ్యతిరికించటం తగదు.బీసీ ప్రజలు తమ న్యాయమైన హక్కుల కోసం దశబ్దలా తరబడి పోరాటలు నిర్వహిస్తున్నారని బీసీల ఓటు బ్యాంక్ కోసం గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42% రిజర్వేషన్ లు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చిందనితెలంగాణ అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల న్యాయమైన డిమాండ్ కి సంపూర్ణ మద్దత్తు తెలియజేయడంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బీజేపీ ప్రభుత్వ పరిధిలో లోకి బీసీ రిజర్వేషన్ ల బిల్లు పంపించి,ఢిల్లీ జంతర్ మంతర్ లో ఒక ధర్నా చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసిందని. కానీ చిత్త శుద్ధితో రిజర్వేషన్ ల అమలుకు ప్రయత్నం చేయలేదు.పార్లమెంట్ సమావేశల సందర్బంగా షెడ్యూల్ 9లో చేర్చి, రాజ్యాంగ రక్షణ కల్పనకై ఇండియా కూటమి (కాంగ్రెస్)పార్లమెంట్ లో గొంతు కూడా వినిపించలేక పోయింది అన్నారు. బీసీ రిజర్వేషన్ లలో ముస్లిం కులాల వాటా ఎలా చేర్చారు...? అనే కుంటి సాకు చూపి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లు అడ్డుకోవడం సరికాదని అన్నారు.ఇదే కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏ ప్రజా పోరాటాలు చేయక పోయిన సరే ఆర్థికంగా వెనుక బడిన వర్గం పేరుతోకేవలం 7రోజుల్లో రిజర్వేషన్ లు జనాభాకి మించి అగ్రవర్ణాలకు 10% అందించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం,దశబ్దలా తరబడి కులాల వెనుక బాటు తనం, ఆర్థిక వెనుక బాటు తనంతో జీవిస్తూ తమ న్యాయంగా దక్కవలసిన రిజర్వేషన్ లకోసం పోరాడుతుంటే బీసీ రిజర్వేషన్ లో ముస్లింలా వాటా ఎలా ఉంది..?అనే కుంటి సాకు చూపుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం బీసీ ప్రజల నోట్లో మట్టి కొడుతుంది అని మండిపడ్డారు.సామాజిక సమానత్వం లేకుండా రాజకీయ ప్రజా స్వామ్యం నిలవదు బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చి చట్ట బద్దత కల్పించి బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాలనీ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42% రిజర్వేషన్ లపై చట్ట బద్దతలేని,కోర్ట్ లలో అబాసు పాలు అయ్యే జీవో నెం 9 విడుదల చేసి కులాల మధ్య కొట్లాటలకు బీజం వేసిందని నిజంగా బీసీ రిజర్వేషన్ అమలు పై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వనికి చిత్త ఉంటే తమిళనాడు తరహా రిజర్వేషన్ల అమలుకై చిత్త శుద్ధితో కేంద్రంపై ఒత్తిడి తీసుకోని రావాలని రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.రాజకీయ పార్టీ లు ఆడుతున్న నాటకం కులాల మధ్య కొట్లాటలకు దారి తీసేలా ఉందని ఇది తెలంగాణ సమాజానికి కూడా మంచిది కాదన్నారు.ఆర్థికంగా వెనుక బడిన వర్గం పేరుతో అగ్రవర్ణాలు వారి జనాభాకి మించి( ఈ డబ్ల్యు ఎస్) పేరుతో 10% రిజర్వేషన్ లు పొందుతూ అత్యంత వెనుక బడిన బీసీ వర్గాల హక్కులను అడ్డుకోవాలని ప్రయత్నం చేయడం సరికాదని అన్నారు.50% రిజర్వేషన్ లు పరిమితి నియమం మాత్రమే అని,సుప్రీం కోర్ట్ తీర్పులో కూడా అసాధారణ పరిస్థితితులలో కులాల వెనుక బాటు తనం,విద్యా లో వెనుక బాటు తనం, ఆర్థిక వెనుక బాటుతనంతో పాటు రాజకీయ వెనుకబటు తనం రాజ్యాంగ బద్దంగా నిరూపించగలిగితే రిజర్వేషన్ లను పెంచుకునే అవకాశం ఇచ్చారని, ఆ దిశగా.రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధి తో అడుగులు వేయాలని రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు.బీసీ రిజర్వేషన్ ల సాధన కొరకు భవిష్యత్తు లో జరిగే ప్రజా ఉద్యమలకి , ప్రత్యక్ష పోరాటలలో భాగస్వామ్యం అవుతుంది అని ప్రకటించారు.విద్యా సంస్థలు, వాణిజ్య సంస్థ లు స్వచ్ఛందంగా బంద్ ను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ సంఘాల ప్రతినిధులు విద్యార్థి నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# బీసీ బిల్లుకు మద్దతుగా హాలియాలో వంట వార్పు కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:18 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 42% బీసీ బిల్లుకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈరోజు రాష్ట్ర బందులో భాగంగా హాలియాలో వంట వార్పు విజయవంతమైన బంధు కార్యక్రమం తేదీ.18/10/2025 శనివారం ఉదయం హాలియా సెంటర్లో జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ మరియు బీసీ సంఘాల ఆధ్వర్యంలో వంట వార్పు సంపూర్ణ బంధు కార్యక్రమం ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్. నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక ఆరోగ్య విధానాల పైన జనగణన మరియు కుల గణన పైన 42% శాతం బీసీ రిజర్వేషన్లు ఉండాలని శాసనసభలో ఆర్డినెన్స్ ప్రవేశపెట్టి ఆమోదం కోసం రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపితే దానిపైన కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కార దిశలో ముందుకు వెళ్లనందున జీవో 9 ప్రవేశపెట్టి 42% బీసీలకు స్థానిక సంస్థలలో కల్పించాలని జీవోని ప్రవేశపెడితే జీవో పైన కొందరు కోర్టుకు వెళ్లి కోర్టు ద్వారా జీవో చల్లనేరదని కోర్టుద్వారా వచ్చిన తర్వాత కొన్ని పార్టీలు సంబరాలు చేసుకున్నాయి ముసలి కన్నీరు కారుస్తూ మళ్లీ రోడ్లపైకి ఎక్కి బీసీల మీద ప్రేమ ఉన్నట్టుగా ప్రేమ వలకపోస్తూ ఉన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేయవలసిన పని చేయకుండా ముసలి కన్నీరు కారుస్తూ ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర బిజెపి నాయకులు మాట్లాడడం సరైనది కాదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తాంఇప్పటికైనా రాష్ట్ర బిసి ప్రజలందరూ గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని తెలియజేస్తూ ఈరోజు జరిగిన వంట వార్పు కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి కోట నాగిరెడ్డి, సంఘీభావం తెలియజేసినారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి ఆంజనేయులు, చెవ్వాకుల రాజు, గోర్ల ఈదయ పొదిల కృష్ణ, మజహార్ మొహినుద్దీన్ వెంపటి శ్రీనివాస్, కరెడ్ల నరసింహ. గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కాకునూరి చిన్న నారాయణ, కూరాకుల శ్రీనివాస్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి, తన్నీరు పుల్లయ్య, కానమోని గౌతం,కాసర్ల గిరి రాజు శీను శేఖర్ మహేష్ శ్రీకాంత్ మహేష్ వినోద్ విగ్నేష్ శివ జయ కృష్ణ నితిన్ అజయ్ తదితరులు పాల్గొన్నారు

# బిసిలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు బీసీప్రజలహక్కు

కాంగ్రెస్, బిజెపి లు బీసీ రిజర్వేషన్ ద్రోహులు ప్రజా గొంతుక న్యూస్ /చిన్నంబావి మండలం/ అక్టోబర్ 18 చిన్నంబావి మండల కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ బందులో భాగంగా బీసీ నాయకుడు దేగ శేకర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బిజెపి పార్టీ ల నైజం అని అన్నారు. కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బహిరంగ సభలో 2023 ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరెషన్ పేరుతో బీసీలకు 42% స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచింది. ఈ హామీలను 9వ నెంబర్ జీవో కింద అమలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి ఈ జీవో అమలు కాదని తెలిసి కూడా ప్రజలను గందరగోళానికి గురి చేసి బీసీల ఓట్లు దండుకోవడం కోసమే ఇదంతా డ్రామాలు అడుతున్నారు అని బీసీ నాయకుడు దేగ శేఖర్ యాదవ్ అన్నారు. అదే విధంగా బిజెపి పార్టీ గతంలో బి పి మండల్ యాదవ్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని 1990 సంవత్సరంలో ప్రభుత్వం మీద వత్తిడి తేవడంతో ఈ బీసీ ఉద్యమాన్ని అనగ తొక్కడం కోసం లాల్ కృష్ణ అద్వానీ రథయాత్ర చేపట్టి బీసీ ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం గతంలో చేస్తే ఇప్పుడున్న బిజెపి నాయకులు ఒక వైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణలో అమలు చేస్తే ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ ఉద్యమం ఉదృతం అవుతుందని మిగతా రాష్ట్రాలు కూడా అడుగుతాయని ఇక్కడే అణగదొక్కుతే మిగతావారు కూడా ఎవరు అడగరు అనే ధోరణిలో బిజెపి పార్టీ ఉంది అని అన్నారు. ఈ రెండు పార్టీలు కూడా బీసీ ద్రోహులు అనడానికి ఇది ఒక నిదర్శనం కొప్పునూరు గ్రామంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బందులో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలను బందు చేయించడం జరిగింది. ఈ బందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, విజయ్ కుమార్, టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అస్నోదిన్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు





# బీసీ రిజర్వేషన్ కై బీసీలంతా ఒక మిల్టన్ ఉద్యమం చేయాలి



సూర్యాపేటలో బీసీ బందు సంపూర్ణం బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 18) సూర్యాపేట:బీసీలంతా ఏకతాటిపై ఉండి 42%బీసీ రిజర్వేషన్ కై ఆనాడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ విధంగా ఉద్యమం కొనసాగించే అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలంతా ఒక మిల్టన్ ఉద్యమంగా కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మట్టిపల్లి మల్లేష్ యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంగా శనివారం ఎంజీ రోడ్డు లోని పూలేని విగ్రహం దగ్గర మీడియాతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కై తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర బందులో భాగంగా సూర్యాపేటలో బీసీ బందును సంపూర్ణంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత పిళ్లై యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వివిధ రకాల రాజకీయ నాయకులు వ్యాపారస్తులు దుకాణదార సముదాయ నాయకులు బిసి బందుకు సహకరించిన అన్ని పార్టీల రాజకీయ నాయకులకు బీసీ రిజర్వేషన్ కై మద్దతు ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణలో బీసీ రిజర్వేషన్ అమలుపై బీసీలంతా ఏకతాటిపై ఉండి ప్రతి గ్రామ మండల జిల్లా వ్యాప్తంగా 42% రిజర్వేషన్ దక్కేవరకు ఆనాడు తెలంగాణ కోసం ఏ విధంగా అయితే ఉద్యమాలు చేశామో బీసీలంతా ఇప్పుడు ఉద్యమాలు చేసే సమయం ఆసన్నమైందని బిసి రిజర్వేషన్ తక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని బీసీలంతా ముక్తకంఠంతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మన్యం హరి, మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బత్తుల కౌసల్య, కంచుకొమ్మల వెంకన్న, భూతరాజు వెంకన్న, కొమ్మ వెంకన్న, కే లింగాచారి, అన్నెపర్తి పద్మ, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల బిక్షపతి గౌడ్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.




# బీసీ హక్కుల సాధన కోసం తరిగొప్పులలో బంద్ విజయవంతం

.బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య తరిగొప్పుల అక్టోబర్ 18 ప్రజాగొంతుక :తరిగొప్పుల మండల ప్రధాన కూడలిలోని వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపాయి.బీసీ సెల్ అధ్యక్షుడు మంద చంద్రయ్య ఆధ్వర్యంలో బీసీ జేఏసీ పిలుపు మేరకు జరిగిన తెలంగాణ బీసీ బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు.42 శాతం రిజర్వేషన్ల అమలు కోసమే కేంద్రం తలవంచేంతవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బంద్‌కు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం19 అక్టోబర్2025

## వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో

# అరుదైన ప్లాస్టిక్ సర్జరీవిజయవంతం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరోసారి వైద్య చరిత్ర సృష్టించారు. సాధారణంగా మెట్రో నగరాల పెద్ద ఆసుపత్రుల్లోనే జరిగే ప్లాస్టిక్ సర్జరీని ఇక్కడ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఆర్థోపెడిక్ వైద్యుడు డా. అనిల్ ఆధ్వర్యంలో నరసింహాచారి అనే రోగికి ప్లాస్టిక్ సర్జరీ చేశారు. ఆయన కాలికి తీవ్రమైన గాయం కావడంతో చర్మం పూర్తిగా దెబ్బతింది. ఈ సందర్భంలో, రోగి శరీరంలోని మరో భాగం నుండి చర్మాన్ని తీసి గాయభాగానికి అమర్చే అరుదైన ఆపరేషన్‌ను డా. అనిల్ విజయవంతంగా పూర్తి చేశారు.ఈ ఆపరేషన్‌కు మత్తు వైద్యుడు డా. తిరుపతి, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సహకారం అందించారు. సూపరింటెండెంట్ డా. పెంచలయ్య ప్రోత్సాహంతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా ముగిసింది.డా. పెంచలయ్య మాట్లాడుతూ, “ఇలాంటి అరుదైన ఆపరేషన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అత్యాధునిక సదుపాయాలతో చేయగలమని ఇది రుజువు చేసింది” అని తెలిపారు.గత 24 గంటల్లో ఈ ఆసుపత్రిలో 2 సాధారణ ప్రసవాలు, 8 ఆపరేషన్ ప్రసవాలు, 5 ఆర్థోపెడిక్ ఆపరేషన్లు, 5 జనరల్ సర్జరీలు ౦ మొత్తం 20 ఆపరేషన్లు జరిగాయి. సిరిసిల్ల జిల్లా ప్రజలు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో లభ్యమయ్యే వైద్య సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని డా. పెంచలయ్య కోరారు.

# ‘దండుపాళ్యం’ పాలన ఎవరిదో అందరికీ తెలుసు...!



అసహనం, నిరాశతోనే మా కేబినేట్‌పై నిరాధార ఆరోపణలు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ““దండుపాళ్యం’ పాలన ఎవరిదో అందరికీ, ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు” అంటూ ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయిన నిరాశ, అసహనం వల్లే కేబినేట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, మంత్రుల మధ్య విభేదాలు, కేబినేట్‌లో గొడవలపై వస్తున్న వార్తలను కట్టుకథలు అని తిప్పికొట్టారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని హెచ్చరించారు. “అలాంటి వారు రాజకీయాల కంటే సినిమాల్లో రచయితలుగా ప్రయత్నిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది” అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.“మా మంత్రులందరికీ ఒకటే జెండా, ఒకటే అజెండా ౦ రాష్ట్ర అభివృద్ధి. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కేబినేట్ సమష్టిగా పని చేస్తోంది. వ్యక్తిగత అజెండా అనే మాట మా వద్ద లేదు. మాకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆశయాలే మా లక్ష్యం” అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. “గత 20 నెలల్లోనే రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మేము పాలనను గాలికొట్టే ప్రభుత్వమైతే ఇంత పెట్టుబడులు వచ్చేవా? మంత్రులు పంచాయతీలు పెట్టుకుంటే ‘ఎలీ లిల్లీ’ వంటి అంతర్జాతీయ సంస్థలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేవా?” అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు తమ అంతర్గత కుమ్ములాటలు, గత పాలనా వైఫల్యాలను దాచిపెట్టేందుకే బురదచల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. “మీ మైండ్ గేమ్స్‌ను ప్రజలు నమ్మరు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి, లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు” అని హెచ్చరించారు.6 నెలల్లోనే రూ.12,864 కోట్ల ఎఫ్‌డీఐలు ‘పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కూడా మాపై దుష్ప్రచారం జరుగుతోంది’ అని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. “గత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లోనే రాష్ట్రానికి రూ.12,864 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్.డి.ఐ) వచ్చాయి. ఇది 2023%-%24లో ఇదే కాలంతో పోలిస్తే 33 శాతం ఎక్కువ. దేశంలో టాప్%-%3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది,” అని తెలిపారు. “2023%-%24లో పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.46 లక్షల కోట్లు. 2024%-%25లో అది రూ.2.77 లక్షల కోట్లకు పెరిగింది. వృద్ధిరేటు 8.68 శాతం, ఇది జాతీయ సగటు 6.2 శాతం కంటే అధికం. ఇవే వాస్తవాలు. వాటిని తెలుసుకొని మాట్లాడాలని ప్రతిపక్షాలకు సూచిస్తున్నాను,” అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.



# సంపూర్ణ మద్దతు తెలిపిన

## రాజకీయ పార్టీల నాయకులు.

తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు శివంపేటలో బంద్ ప్రశాంతం.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు పిసి బందును విజయవంతం చేశారు. అందులో భాగంగా శివంపేట మండల కేంద్రంలో నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నాను నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంతకుముందు బీసీ బంద్ కు సహకరించవలసిందిగా దుకాణదారులను వ్యాపారస్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసివేసి బీసీబందుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల తాజామాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మెదక్ జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులుమన్సూర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, శివంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య ముదిరాజ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల తెరాస నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తరిగొప్పుల మండలంలో రోడ్డు ప్రమాదం

. ఏంబిబిస్ డాక్టర్ నవీన్ కిశోర్ దుర్మరణం.మూలమలుపులోని చెట్టే డాక్టర్ నవీన్ కిశోర్ ప్రాణం తీసిందితరిగొప్పుల మండలం ప్రజా గొంతుక అక్టోబర్ 18, జనగామ జిల్లా తరిగొప్పుల మండలంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ నవీన్ కిశోర్ మృతి చెందాడు.మరియపురం అక్కరాజుపల్లి మధ్యలోని మూలమలుపు వద్ద శుక్రవారం సుమారుగా రాత్రి 10 గంటల సమయంలో ఆయన ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వగా, అంబులెన్స్ చేరేసరికి నవీన్ కిశోర్ అప్పటికే మృతి చెందాడని అంబులెన్స్‌లో ఉన్న డాక్టర్ తెలిపారు. అనంతరం డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతుడైన డాక్టర్ నవీన్ కిశోర్ స్వస్థలం పల్నాడు జిల్లా, కారంపూడి అని పోలీసులు గుర్తించారు. ఆయన మంచిర్యాల వసుధ హాస్పిటల్‌లో వైద్యుడిగా సేవలు అందిస్తున్నారు.నవీన్ కిశోర్ కి భార్య ఒక కుమారుడు నవీన్ ప్రేమ వివాహం భార్య కూడా ఏంబిబిస్ డాక్టర్ నవీన్ మృతి తో భార్య హిమబిందు కన్నీరుమున్నీరు ఆఇంది మూలమలుపులో ఉన్న చెట్టు ప్రమాదాలకు కారణమవుతోంది, గత సంవత్సర కలలో ఎన్నో ప్రమాదాలు జరిగినవి ఎప్పటికైనా సంబదిత అధికారులు స్పందించి చెట్టు ను తొలగించకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతం కావచ్చని హెచ్చరించారు. ఆర్అండ్‌బీ అధికారులు తక్షణం చర్య తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



# ప్రశాంతంగా కొనసాగిన బీసీ బంద్.

## జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:18:: దూల్మిట్ట న్యూస్:: మండలంలోని జాలపల్లి గ్రామంలో శనివారం “బంద్ ఫర్ జస్టిస్” పేరిట బీసీ రాష్ట్ర బంద్ పిలుపు ప్రశాంతంగా కొనసాగిందని జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ, బీసీ నాయకుల ఆధ్వర్యంలో నేడు బంద్ కు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కోర్టు స్టే ఇచ్చింది ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి నిరాశ కలగడంతో, బీసీ సంఘాల పెద్దలందరూ, మరియు గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఇట్టి బందుకు మద్దతు ప్రకటించారని అన్నారు, గ్రామంలోని స్కూల్ మరియు కిరణం షాపులు హోటల్లు అన్ని బంద్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ పాల్గొన్నారు. మరియు యాకుబ్ గౌడ్, నర్మెట కాశి రాములు, ముస్తఫా, పోతిరెడ్డి శ్రీను, గొడుగు జంపయ్య, తుపాకుల యాదగిరి, సత్తయ్య, నర్మెట రంజిత్, నాగులపల్లి బాలయ్య, యాసరేని నరసింహులు, గొట్టిముక్కుల పెంటాచారి, రంగు రాజు, గ్రామ ప్రజలు, బిసి నేతలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యడం జరిగింది. ఇట్టి బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పండుగ రోజు కూడా పస్తులేనా?



ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):జాతీయ ఆరోగ్య మిషన్ కింద పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సెప్టెంబర్ నెల వేతనం రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిసారీ జీతాల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని,పండుగలు వచ్చినా పస్తులుండే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన చెందుతున్నారు.సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల్లో సుమారు 17,541 మందికి పైగా ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులు పనిచేస్తున్నారు.రెగ్యులర్ ఉద్యోగులకు మాత్రం ప్రతి నెలా 1వ తేదీన జీతాలు ప్రభుత్వం చెల్లిస్తుంది...ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం ఎందుకు సమయానికి చెల్లించడం లేదని ఉద్యోగులందరూ వాపోతున్నారు.దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని మీడియా ద్వారా సమావేశంలో తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర లో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ...సెప్టెంబర్ 2025 జీతం విడుదల కాలేదని వేతనాము ఒక వారం రోజుల్లో సెప్టెంబర్ వేతనం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేస్తామని మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం...

# సూర్యాపేటలో ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ అవగాహన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- సూర్యాపేటలో డాక్టర్ రాజీవ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులకు అవగాహన సదస్సు జరిగింది.అర్హత కలిగిన వైద్యుల ద్వారానే నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ “ప్రపంచంలో అత్యంత విలువైనది ఆరోగ్యం, ప్రాణం. వైద్యం కేవలం వృత్తి కాదు, సేవా యజ్ఞం. వైద్య వృత్తిలో సేవా దృక్పథాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత” అన్నారు. ఇటీవల ఐఎంఏ, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డాక్టర్లకు ఇలాంటి కార్యక్రమం నిర్వహించినట్టు గుర్తుచేశారు. అదే దిశగా, ఈసారి హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్‌లకు ప్రత్యేకంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.అర్హతలేని వైద్య ప్రాక్టీస్‌పై హెచ్చరిక “హాస్పిటల్స్‌లో అర్హతలేని వ్యక్తులు వైద్యం చేయడం చట్టవిరుద్ధం. అర్హత లేని వారిని నియమించినా లేదా వారిని ప్రోత్సహించినా, బాధ్యత హాస్పిటల్‌కే ఉంటుంది.ఎంబిబిఎస్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఉన్నవారే అల్లోపతి వైద్యం చేయగలరు” అని డాక్టర్ రాజీవ్ స్పష్టం చేశారు. కమీషన్ల వ్యవహారంపై ఆందోళన అర్హత లేని వ్యక్తులను కమీషన్లతో ప్రోత్సహించడం సాధారణమైపోయిందని, ఇది నైతికంగా తప్పు మాత్రమే కాకుండా వైద్య వృత్తి గౌరవాన్ని దిగజారుస్తోందని డాక్టర్ రాజీవ్ పేర్కొన్నారు. “రోగికి ఇవ్వవలసిన ప్రధాన ఔషధం విశ్వాసం.కాని వ్యాపార దృష్టితో తీసుకునే నిర్ణయాలు రోగుల ప్రాణాలపై ప్రభావం చూపుతాయి” అన్నారు. సేవకు ప్రాధాన్యం ఇస్తూ కమిషన్‌లకు వ్యతిరేకంగా నిలిచిన సూర్యాపేట వైద్య సమాజం రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. “సూర్యాపేటలో నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండగానే, కొంతమంది దళారులు అధిక కమీషన్ల కోసం రోగులను ఖమ్మం తీసుకెళ్తున్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి” అని హెచ్చరించారు.యాంటీబయోటిక్స్ దుర్వినియోగంపై హెచ్చరిక సరైన పరీక్షలు లేకుండా యాంటీబయోటిక్స్ వినియోగం పెరగడం వల్ల యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ అనే ప్రమాదం పెరుగుతోందని డాక్టర్ రాజీవ్ చెప్పారు.“ఇది భవిష్యత్ తరాల ఆరోగ్యానికి తీవ్రమైన సవాల్‌గా మారుతుంది” అన్నారు. సూర్యాపేట %-% నైతిక వైద్యానికి ఆదర్శం“సేవా దృక్పథం, పారదర్శకత, నైతిక విలువలు ఉన్న వైద్య వ్యవస్థను సూర్యాపేట నుంచే ఆవిష్కరిద్దాం. నిబంధనలు పాటించే వైద్యులకు పూర్తి రక్షణ ఉంటుంది. కానీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు,” అని డాక్టర్ రాజీవ్ హెచ్చరించారు. ఈ సదస్సులో అనేక మంది వైద్యులు, హాస్పిటల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీసీ రిజర్వేషన్ పై కేంద్ర ప్రభుత్వ వైఖరి ని నిరసిస్తూ రాస్తారోకో

పాల్గొన్న వామపక్ష పార్టీల నాయకులుప్రజా గొంతుక అక్టోబర్ 18 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి మలకలపల్లి మండలం లోని జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ల పిలుపు మేరకు గ్రామంలోని వ్యాపార సముదాయాలు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి.కార్యక్రమం లో బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమానికి మద్దతుగా గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం



బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియపరిచిన వామపక్ష పార్టీ నాయకులు.బీసీ లకు రిజర్వేషన్లు 42 శాతం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్, సిపిఐ పార్టీ నాయకులు షేక్ జబ్బర్,సీతయ్య గూడెం పంచాయతీ మాజీ సర్పంచ్ కారం సుధీర్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సురభి రాజేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు కొప్పుల రాంబాబు,మైనార్టీ సెల్ నాయకుడు ఎండి షబ్బీర్,టిఆర్ఎస్ నాయకుడు పలగాని చెన్నకేశవులు,సమ్మయ్య తెలుగుదేశం పార్టీ నాయకుడు తోట వెంకటేశ్వర్లు,బీసీ సంఘం యువజన విభాగ నాయకుడు గాదెగోని వెంకటేష్,అఖిలపక్షాల నాయకులు కార్యకర్తలు మరియు బీసీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మద్దతు అంటారు.. కానీ ఫైల్స్ మూసే వారు ఎవరు?




42% బీసీ రిజర్వేషన్‌పై రాజకీయ ముసుగులు బహిర్గతం అవుతున్నాయి ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/రాజుతెలంగాణలో బీసీల 42% రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ పిలుపుతో ప్రజా ఉద్యమం వేగం పుంజుకుంది.ప్రతీ రాజకీయ పార్టీ "మద్దతు" అంటూ బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నా, ఫైల్‌లు మాత్రం కదలడం లేదు!దాంతో ప్రజల్లో మిన్నంటుతున్న ప్రశ్న ఒక్కటే ం మద్దతు ఉంటే, హక్కు ఎందుకు ఇవ్వడం లేదు?" మాటల్లో మద్దతు ం ఫైల్‌లో నిలిపివేత బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతు లభించినా, బిల్లు మాత్రం 9వ షెడ్యూల్‌లో చేర్చబడలేదు.కేంద్రం నిర్ణయాధికారంలో ఉన్నా కూడా, చర్యలు కనిపించడం లేదని బీసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు." సర్వేలు కాదు ం సంతకాలు కావాలి!" అని బీసీ సంఘాలు గళం విప్పాయి.వీధులపై పోరాటం జ్వాలలా వ్యాపిస్తుండగా, అధికార పార్టీలు మాత్రం ప్రకటనలతో కాలం గడుపుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బీసీ నేతల ఆవేదనబీసీ జేఏసీ నేతలు మండిపడుతూ చెప్పారు. మద్దతు ప్రకటనలు కాదు ం ఫైల్‌లు కదలాలి!బీసీల హక్కు మాటల్లో కాదు, నిర్ణయాల్లో కనిపించాలి! వారి డిమాండ్‌లు స్పష్టంగా ఇవి:42% బీసీ రిజర్వేషన్ బిల్లును తక్షణమే 9వ షెడ్యూల్‌లో చేర్చాలి.రాష్ట్ర ప్రభుత్వం ఫైల్‌లను ముందుకు తీసుకెళ్లాలి.బీసీ సర్వే నివేదికలను పబ్లిక్ చేయాలి.బీసీల వాటాపై రాజకీయాలు కాకుండా న్యాయం జరగాలి.ప్రతీ పార్టీ మద్దతిస్తే ం బిల్లులు ఎందుకు ఆగిపోయాయి?" ప్రజల్లో వ్యాపిస్తున్న ఆవేదన ఇదే: "బీసీ ఓటు కోసం మాత్రమేనా ఈ మద్దతు?"ప్రతీ పార్టీ బీసీలను గుర్తు చేసేది ఎన్నికల సమయంలో మాత్రమేనా?"మద్దతు ఉంటే ం బీసీ రిజర్వేషన్ ఫైల్ ఎక్కడ?"సంఘాల నాయకులు స్పష్టంగా చెబుతున్నారు.ఇంకా మోసం ఆగదు! ఫైల్‌లు కదిలేవరకు ం పోరాటం ఆగదు.ప్రజా ఉద్యమం స్లోగన్‌గా మారిన పిలుపుమద్దతు కాదు ం సాధన కావాలి!బీసీ హక్కు మాటల్లో కాదు ం చట్టంలో కనిపించాలి!ప్రతీ గ్రామంలో, ప్రతి ర్యాలీలో ఇదే నినాదం మార్మోగుతోంది. బీసీ జేఏసీ హెచ్చరిక స్పష్టం ం ఫైల్‌లు కదిలేవరకూ పోరాటం ఆగదు,బీసీల హక్కు దోచే రాజకీయ ముసుగులు బహిర్గతం చేస్తాం. ప్రజా గొంతుక న్యూస్ రాజు యాదవ్ వ్యాఖ్య: రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించడం సులభం, కానీ అమలులో చూపించకపోవడం బీసీల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.బీసీ ఉద్యమం కేవలం హక్కుల కోసం కాదు ం సమాజ న్యాయం కోసం మంటగా దగ్ధమవుతున్న పోరాటం!

# వరంగల్ లో బిసి బంద్ విజయవంతం ...

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ బందు పిలుపు మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో బీసీ బంద్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల



శ్రీహరి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోరవి పరమేష్,కార్పొరేటర్ గుండేటి నరేందర్,కార్పొరేటర్ బస్వారాజ్ శ్రీమాన్,గోరంట్ల రాజు,కారేటే ప్రభాకర్,ఎల్.శీను, సదానందం,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ బిసి బందు కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేసినారు.

# బీసీ రిజర్వేషన్లపై పాలక పార్టీల ద్వంద వైఖరి విడనాడాలి

-బీసీ బందుకు బిజెపి మద్దతు సిగ్గుచేటు-బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి-వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ జయప్రదం-వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ నిరసన ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):బీసీ రిజర్వేషన్లను రాజకీయ యోజనాల కోసం వాడుకుంటూ బీసీలను అణచి వేస్తూ బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న పాలక పార్టీలు తమ ద్వంద విధానాలను విడనాడాలని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్) ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపెల్లి రవి,సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్,రఘుసాల సుమన్,సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి డిమాండ్ చేశారు.ఈరోజు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అగ్రవర్ణ ఆధిపత్య పాలక పార్టీల వైఖరిని నిరసిస్తూ రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చాలని కోరుతూ చేపట్టిన రాష్ట్ర బందులో భాగంగా వరంగల్ పట్టణంలో ఎం సి పి ఐ (యు),సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,సిపిఐ ఎంఎల్ లిబరేషన్, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఆందోళనలో ఆయా పార్టీల జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్,కొత్తపెల్లి రవి,ఎలకంటి రాజేందర్,అక్కనపెల్లి యాదగిరి మాట్లాడుతూ....బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్రంలోని బిజెపి బీసీల బందుకు మద్దతు తెలపడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు




ఉన్నప్పటికీ కేవలం 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇవ్వటానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆర్డినెన్స్,జీవో నెంబర్ 9 లు తీసుకువచ్చి చట్ట పరిధిలో అమలు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నదని ఇలాంటి పరిస్థితుల్లో బీసీ ప్రజలు పాలక పార్టీల ద్వంద విధానాలను గమనించి ఎండగట్టాలని పిలుపునిచ్చారు.బీసీ రిజర్వేషన్ల కోసం జరిగిన బందును జయప్రదం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి తక్షణమే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చిత్తశుద్ధిని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు.అగ్రవర్ణ అగ్రకుల ఆధిపత్య పార్టీలకు పాలకులకు తగిన బుద్ధి చెప్పే విధంగా బిసి ఓటర్లు ప్రజలు చైతన్యవంతం కావాలని మేము ఎంతో మాకు అంత వాటా కావాలని నినదిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ నగర నాయకులు సుంచు జగదీశ్వర్,ముక్కెర రామస్వామి న్యూ డెమోక్రసీ నాయకులు గంగుల దయాకర్,బండి కోటేశ్వర్,జన్నారం రాజేందర్ మాస్ లైన్ జిల్లా నాయకులు చిర్ర సూరి,మైదం పాని లిబరేషన్ నాయకులు రవిరాకుల ప్రసంగి జన్ను ప్రవీణ్,అప్పల శంకరాచారి ప్రజా సంఘాల నాయకులు ఐతం నాగేష్,ఎగ్గని మల్లికార్జున్,మహమ్మద్ మహబూబ్ పాషా,అప్పనపురి నర్సయ్య,మాలి ప్రభాకర్,నలివెల రవి,దామెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాంకిషన్ సేవలు చిరస్మరణీయం: డీఈవో రాదాకిషన్

పాపన్నపేట, అక్టోబర్ 18(ప్రజా గొంతుక))పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల రాంకిషన్ పదవీ విరమణ కార్యక్రమం నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాలలోమొహమ్మద్ నజీరుద్దీన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు . ఈకార్యక్రమానికి మెదక్




జిల్లా విద్యాధికారి రాదాకిషన్ పాల్గొని,ప్రసంగిస్తూ నాలుగు దశాబ్దాల సుదీర్ఘమైన తన సర్వీస్ లో ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చి దిద్దారని, అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ఎన్నో అద్భుతమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో డీఎస్వో రాజిరెడ్డి,కొండల్ రెడ్డి,నీలకంఠం,పీడీ ఆనందం,డాక్టర్ చంద్రశేఖర్,మధుమోహన్ పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు,మండల ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యులు,మిత్రబృందం పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,అశోక్ కుమార్ నర్సిములు సిద్దేశ్వర్,రేఖ ముజీబ్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మార్కెట్ కమిటీ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ కార్యదర్శి కొప్పుల వేణరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుప్పిరెడ్డిగూడెం 10వ వార్డు, రాయిని గూడెం 11వ వార్డులోని 1, 2 ఐకెపి కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.



రైతులు ఐకెపి కేంద్రాల్లో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి గ్రేడ్ వన్ 2,389, సాధారణ రకం 2,369, మద్దతు ధరను పొందాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, చింత వెంకన్న, ఎల్గూరి వీరయ్య గౌడ్, కుప్పిరెడ్డి గూడెం ఐకెపి కేంద్రం నిర్వాహకులు చెరుకుపల్లి ఉప్పమ్మ, కట్టా రాజేశ్వరి, సందీప్, కనుక కవిత, కనుకు సునంద, కనుకు రమణ, రాయినిగూడెం 1ఐకెపి కేంద్రం అధ్యక్షురాలు ఆవు దొడ్డి గౌతమి, ఆర్పీ ఫణిమా, కార్యదర్శి కె, మంగమ్మ, రాయన గూడెం ఐకెపి 2 అధ్యక్షురాలు వినోద, ఆర్పీ శిరీష, సునీత, కొప్పుల రజిత, మోదుగులక్ష్మి, మంద రామిరెడ్డి, నారాయణ వీరారెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, మాలే శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగార్జున రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, యలగబోయిన మధు, మద్ది నాగరాజు, ఎర్రయ్య, ఎల్గూరి వెంకటేష్, టీఎంసీ శ్వేత, సివో సువర్ణ, ఏఈఓ స్వాతి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మద్దూరులో బీసీ జేఏసి బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు: బంద్ విజయవంతం "మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:18:: మద్దూరు న్యూస్:: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో శనివారం బీసీ జేఏసీ బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేక మల్లేశం, ఉపాధ్యక్షులు ముత్యాల మనోహర్, బోయిని శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ కాటం బాలయ్య, బూరుగు శంకర్ గౌడ్, తోడేంగల



భాస్కర్, మహమ్మద్ షౌకత్ బాయ్, ముంతాజ్, ఇట్టబోయిన కనకచంద్రం, శ్రీశైలం, వేలుపుల ప్రకాశం, పూల కనకయ్య, బూరుగు రాజు గౌడ్, గుండెగోని మల్లేశం, నేరటి కిషోర్, నవీన్, సంజీవులు, శ్రీకాంత్, షకీల్, మరియు బిసి కులాల సంఘాల నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఏ పార్టీ అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సీట్లు కల్పిస్తుందో ఆ పార్టీకి బీసీ నాయకుల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు

# సంపూర్ణ మద్దతు తెలిపిన రాజకీయ పార్టీల నాయకులు.

తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరక వెల్దుర్తి బందు ప్రశాంతం. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18 10. 2025 మెదక్ జిల్లా. వెల్దుర్తి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు బిసి బందును విజయవంతం చేశారు. అందులో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నాను నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అంతకుముందు బీసీ బంద్ కు సహకరించవలసిందిగా దుకాణదారులను వ్యాపారస్తులను కోరడంతో తమ తమ దుకాణాలను మూసివేసి బీసీబందుకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్ తలారి మల్లేష్ శే క గౌడ్ బిఆర్ఎస్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్ వెన్నవరం మోహన్ రెడ్డి రమేష్ గౌడ్ కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వార్తకు వ్యాపారులు తదితరులు పాల్గొని బందు విజయవంతం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం19 అక్టోబర్2025

# గుర్రంపోడు లో బీసీ బంద్ విజయవంతం



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలనీ బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శనివారంగుర్రంపోడు మండల కేంద్రం లో అఖిల పక్షం ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల లు ప్రభుత్వకార్యాలయలు మూసివేశారు అనంతరం నల్గొండ –దేవరకొండ ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు కార్యక్రమం లో అఖిలపక్ష నాయకులు పాశం గోపాల్ రెడ్డి వజ్జ ధనుంజయ్య తిరుపతి రావ్ రాములు కృష్ణ గౌడ్ లక్ష్మిపతి కామేశ్వర్ సర్వయ్య సయ్యద్ మియా లాలయ్య యాదయ్య హరికృష్ణ జగదీశ్వర్ రెడ్డి ప్రవీణ్ వెంకట్ రెడ్డి బలరాం అంజయ్య తదితరులు పాల్గొన్నారు




# కార్పొరేటర్ గుండేటి నరేందర్‌కు అస్వస్థత

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): బీసీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర బంద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమైదాన్ సెంటర్‌లో నిర్వహించిన ర్యాలీలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ ఆకస్మికంగా అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆయన అక్కడికక్కడే పడిపోవడంతో కాంగ్రెస్ నాయకుడు ఎల్. శ్రీనివాస్, బస్వరాజు సారయ్య సహకారంతో వెంటనే సిపీఆర్ చేసి, ఆయనను కారులో సమీపంలోని సంరక్ష హాస్పిటల్‌కు తరలించారు.నరేందర్‌ను వైద్యులు పరీక్షించి ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుతాం




ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 18)18-10-2025 బిసి జెఏసి చేపట్టిన రాష్ట్ర స్థాయి బందులో బిసి నూర్ బాష్/దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజిస్ట్రేషన్ ఫోరం తరపున పాల్గొనడం జరిగినది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించడం కోసం ఈ బందు జరిగినది. నారాయణగూడ వైఎంసి నుండి అబిడ్స్ సర్కిల్ వరకు పాదయాత్ర రాలి జరిగినది. ఈ సందర్భంగా వక్తలు అందరూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేవరకు కేంద్రంలో తొమ్మిదవ షెడ్యూల్ లో పొందుపరచెవరకు ఈ పోరాటం సాగుతుందని చెప్పడం జరిగినదిఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీ కోదండ రామ్ గారు, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు గారు, సీపీఐ శ్రీ నారాయణ ఇతర నాయకులు, మన సంఘం నుండి నాతో పాటు ఇస్మాయిల్ ఉపాధ్యక్షులు, డాక్టరు అబ్దుల్ షాహిద్ ఉపాధ్యక్షులు జాతీయ ఓబీసీ, మొహమ్మద్ రసూల్ , కార్యనిర్వాహక సెక్రటరీ మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# సహకార ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 18 :మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా భక్తజన సందడి నెలకొంది. ఉదయం నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న రామాలయంలో సీతారాముల వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రత్యేక హారతి నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు సామూహిక వ్రతాలు ఆచరించారు. దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన అర్చకులు దేవదత్తశర్మ, ప్రభుశర్మ, దేవిశ్రీ, శ్రీహర్ష శ్రీ చరణ్ శ్రీ వత్సవా శర్మ సిబ్బంది రామకృష్ణ,పాల్గొన్నారు.

# పెద్ద చెరువు అలుగు లికేజిని అరికట్టండి.

## ఇరిగేషన్ అధికారుల తీరుపై రైతుల మండిపాటు.

## మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 18: మెదక్ జిల్లా. శివంపేట మండలం,భారీ వర్షాలకు ఇటీవలే నిండిన శివంపేట పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగులు పారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేయగా, నిండా నిండిన చెరువు నీరంతా అలుగుల రాయి కట్టడం సిమెంట్ సందుల నుండి లికేజి అయి నీరంతా వృధాగా పోతున్నాశివంపేట సంబంధిత అధికారులు స్పందించడం లేదని శనివారం రైతులు ఆందోళన నిర్వహించారు. ఎన్నో రోజుల నుండి శివంపేట పెద్ద చెరువు అలుగుల నుండి లికేజిల అవుతున్న ఇరిగేషన్ ఏఈ సునీతా ఇంతవరకు చెరువును సందర్శించిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.చెరువులో నీళ్లుంటేనే భూగర్భ జలాలు పెరిగి, బోరు, బావుల నుండి పుష్కలంగా నీళ్ళొస్తాయని ఉదరగొట్టే ఉపన్యాసాలిచ్చే ఇరిగేషన్ అధికారులకు శివ్వంపేట చెరువు అలుగు లికేజి అవుతున్న దృశ్యం కనబడటం లేదా అని మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. మండల కేంద్రమైన శివంపేట చెరువునే పట్టించుకోవడం లేదంటే మిగతా గ్రామాలలోని చెరువులు, కుంటలను ఇరిగేషన్ అధికారులు ఇంకేం పట్టించుకుంటారని ఆయన మండిపడ్డారు. ఇంతటి భారీ వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు భారీగా నిండిన గాని మండల ఇరిగేషన్ ఏఈ సునీతా ఏఒక్క చెరువును, కుంటను సందర్శించక పోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇలాంటి అధికారుల తీరు వల్లనే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ నర్సాపూర్ డీఈ శివ్వంపేట పెద్ద చెరువును సందర్శించి, లికేజి అయి నీరంతా వృధాగా పోతున్నా చెరువు నీటిని అరికట్టి, రైతులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు షేక్ అలీ, సుశీల సురేష్ నాయక్, కర్రె మైసయ్య,బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బీసీబంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఎండి మసూద్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన బి సి బందు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందనే బీసీ బిల్లును బీజేపీ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వంతో బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదు అన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్రం బీసీ బిల్లును ఆమోదించాలి. 42శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధించుకుంటామని దిమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జ్ బండ కింది హరిబాబు,మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, బాలకిషన్, గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, కోక్కలకొండ బాబు దాచేపల్లి నర్సింగరావు, దాచేపల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బంద్ లో పాల్గొన్న బిజెపి, అఖిలపక్షం,ప్రజా సంఘాల నాయకులు




ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (అక్టోబర్ 18) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ కార్యక్రమం ఆత్మకూరు మండల వ్యాప్తంగా విజయవంతమయింధని ఉదయం నుంచే భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందము లతోపాటు అఖిలపక్ష నాయకులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు మండల కేంద్రానికి చేరుకొని బంద్ లో పాల్గోని దుకాణాలు,వర్తక వాణిజ్యసముదాయాలు,స్కూల్లు, కాలేజీలు,బ్యాంకులు మూసి వేయించారు.అనంతరం పాత బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ ప్రజా సంఘాలు,కుల సంఘాల నాయకులతో కలిసి బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి,ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం వల్లనే బీసీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు పట్ల చిత్తశుద్ధి లేదని, దీనికి కోర్టు తీర్పు నిదర్శనమని అన్నారు. 42% బీసీ రిజర్వేషన్లపై అమలులో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే ప్రభుత్వానికి సూచించడం జరిగిందని గుర్తు చేశారు బీసీ లను కాంగ్రెస్ మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్ల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని,42 శాతం పేరిట కాంగ్రెస్ పార్టీ బీసీ లను ఆశల పల్లకిలో ఊరేగించిందని,ఏమీ కాకముందే కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకే కుట్ర పన్నిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి,రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని అప్పటి వరకు బీసీల పక్షాన తాముండి పోరాడుతామని వెల్లడించారుకాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ సాధించేవరకు బిజెపి ఆధ్వర్యంలో పోరాడుతామని వారు స్పష్టం చేశారు.ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు అర్షం సుధాకర్ మాదిగ,గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్ బీజేపీ జిల్లా నాయకులు వంగాల బుచ్చిరెడ్డి,సముద్రాల రవి మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య ,కుక్కల కుమారస్వామి,బయ్య మాలగం కుక్కల సదయ్య,వరికెల రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.




## బీసీ బందును విజయవంతం చేసిన

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 18) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బందును విజయవంతం చేయడానికి బీసీలకు మద్దతుగా స్వచ్ఛందంగా దుకాణాలను బంద్ చేయించారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది.బిఆర్ఎస్ పార్టీ నాయకుల బంద్ పిలుపునకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి.కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు కాలేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకం అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ బంద్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు రామ్ శెట్టి లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గాదె రాజేందర్, మేకల వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, నాయకులు గడిపే విజయ్,కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి సుమన్, ప్రశాంత్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.